



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 330, పేజీలు - 08

బుధవారం, ఏప్రిల్ 23, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


## తెలంగాణ-జపాన్ భాగస్వామ్యం

**- హిరోషిమాలో సీఎం రేవంత్ రెడ్డి టీమ్**





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు నేతృత్వంలోని తెలంగాణ అధికారుల బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రి ఫెక్చర్ (రాష్ట్ర ప్రభుత్వం) ను సందర్శించింది. ఈ సందర్భంగా హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సమావేశమయ్యారు. రెండు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హిరోషిమా ప్రభుత్వ ఆతిథ్యానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శాంతితో పాటు సాంకేతిక పురోగతిలో హిరోషిమా ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని అన్నారు. తెలంగాణ కూడా కొత్త ఆవిష్కరణలు, సుస్థిర విధానాలు, శాంతియుత వాతావరణానికి కట్టుబడి ఉందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ, హిరోషిమా కలిసి పని చేయగలిగే రంగాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. వ్యర్థాల నుంచి ఇంధనం తయారీ చేసే సాంకేతికతపై సహకారం, మున్సిపల్ వ్యర్థాల ప్రాసెసింగ్, మురుగు నీటి శుద్ధి, పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, అర్బన్ ఇన్నొవేషన్, డిజాస్టర్ రెస్పాన్స్ మోడల్స్, భూగర్భ మెట్రో ఇంజినీరింగ్, హైదరాబాద్‌లో స్మార్ట్ సిటీ పరిష్కారాలు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ తయారీ, ఆధునిక పరిశ్రమల అభివృద్ధి, హిరోషిమా-తెలంగాణ ఆటోమోటివ్ అండ్ మొబిలిటీ కారిడార్ ఏర్పాటు, ఈ రంగాల్లో భారతదేశంలోని ప్రముఖ పరిశ్రమలు, సంస్థలు భాగస్వామ్యంతో ముందుకు వెళ్లే అవకాశాలను అభిప్రాయపడ్డారు. ఈ అధికారిక పర్యటన

2లో..

## జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి

**- 27 మంది పర్యాటకులు మృతి - 20 మంది పరిస్థితి విషమం**



**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** అమర్‌నాథ్ యాత్రకు ముందు జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. జమ్మూ కాశ్మీర్‌కు వచ్చే పర్యాటకులే లక్ష్యంగా ఈ ఉగ్రదాడి జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు. అనంత్‌నాగ్ జిల్లా పహల్‌గామ్ ప్రాంతంలో జరిగిన ఈ కాల్పుల్లో ముగ్గురు టూరిస్ట్‌లు మృతి చెందగా మరో 9 మంది పర్యాటకులకు గాయాలు అయ్యాయి. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. దీంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు, భద్రతా బలగాలు, మెడికల్ సిబ్బంది హుటాహుటిన ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఇక ఈ ఉగ్రదాడికి కారణం తామే అంటూ టీఆర్ఎఫ్ ప్రకటించింది.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్ ప్రాంతంలో ఈ దాడి జరిగింది. ఇక టూరిస్ట్‌లపై ఉగ్రదాడి జరిగినట్లు సమాచారం అందుకున్న భద్రతా బలగాలు అలర్ట్ అయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతం మొత్తం కూంబింగ్ ప్రారంభించాయి. ఈ ఘటనతో ఒక్కసారిగా జమ్మూ కాశ్మీర్‌కు వచ్చే

2లో..

## చంద్రబాబుకు తొలి ఓటమి

**- లెక్కలు మారుతున్నాయ్**

- వైసీపీ పీఏసీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై జగన్ తీవ్ర విమర్శలు
- కక్ష సాధింపు రాజకీయాలు, అవినీతి పెరిగిపోయాయని ఆరోపణ
- విశాఖ భూములు, అమరావతి పనులపై ప్రభుత్వ నిర్ణయాలను తప్పుబట్టిన జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం మొదటిసారి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సమావేశంలో పార్టీ శ్రేణులకు, ముఖ్య నేతలకు అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి కీలక దిశానిర్దేశం చేశారు.

2లో..

## పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుల నుంచి కర్నూలులో హైకోర్టు బెంచ్ వరకు..

### - కేంద్రం వద్ద చంద్రబాబు ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు, కేంద్ర పథకాలపై కేంద్ర మంత్రులతో మంగళవారం చర్చించారు. విదేశీ పర్యటన ముగించుకుని సోమవారం రాత్రి ఢిల్లీ చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. ముందుగా కేంద్ర జల్ శక్తి మంత్రి సి.ఆర్.పాటిల్ తో భేటీ అయిన సీఎం చంద్రబాబు నాయుడు అనంతరం కేంద్ర న్యాయ శాఖామంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, వాణిజ్య, పరిశ్రమల శాఖా మంత్రి పీయూష్ గోయల్,కేంద్ర హోం మంత్రి అమిత్ షాలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు ప్రాజెక్టులకు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు.

### పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై కేంద్రమంత్రితో చర్చ

ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిజీబిజీగా పర్యటిస్తున్నారు. ఒకేరోజు నలుగురు కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. రాష్ట్రానిక సహాయం అందించాలని కోరారు. కేంద్రజలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ పథకానికి కేంద్ర నిధుల మంజూరుపై చర్చించారు. కేంద్ర పథకమైన జల్ జీవన్ మిషన్‌ను రాష్ట్రంలో విస్తృత స్థాయిలో ఉపయోగించుకోవాలని భావిస్తున్న ముఖ్యమంత్రి ఈ పథకానికి నిధుల విడుదలపై కేంద్ర మంత్రితో చర్చించారు. అదే విధంగా రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపైనా కేంద్ర జలశక్తి మంత్రికి వివరించి ఈ ప్రాజెక్టుకు సాయం చేయాలని కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే కలిగే ప్రయోజనాలు



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర మంత్రికి వివరించారు. అదే విధంగా కేంద్ర అటల్ భూజల్ యోజన్ కార్యక్రమంపై భేటీలో చర్చించారు. భూగర్భ జలాల వృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించిన సీఎం చంద్రబాబు

2లో..

## ఆ పోలీసు అధికారుల పేర్లు రాసి పెట్టుకుంటాం

**- రిటైరైనా వదిలేది లేదన్న కేటీఆర్**

- లగచర్ల బాధితులను కొంతమంది పోలీసులు వేధిస్తున్నారని తెలిసిందన్న కేటీఆర్
- మూడేళ్లలో అధికారంలోకి వచ్చి చర్యలు తీసుకుంటామన్న కేటీఆర్
- సీఎం క్షమాపణ చెప్పాలని, పోలీసులను తొలగించాలని డిమాండ్
- చర్యలు తీసుకోకుంటే సుప్రీంకోర్టుకు వెళతామని హెచ్చరిక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** లగచర్ల బాధితులను ఇంకా కొందరు పోలీసులు వేధిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి అధికారుల పేర్లను రాసిపెట్టుకుంటామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో మూడేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అప్పుడు అతిగా ప్రవర్తించిన అధికారులు రిటైర్ అయినా, ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు

2లో..

## కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమకు ప్రోత్సాహం

**- గద్దర్ అవార్డుల ఫంక్షన్ అద్భుతంగా జరగాలన్న భట్టి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గద్దర్ సినిమా అవార్డుల ఫంక్షన్ కార్యక్రమాన్ని నభూతో నా భవిష్యత్తు అన్నట్లుగా జరపాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. ఎల్వీ ప్రసాద్ సినీ ల్యాబ్‌లో మంగళవారం నిర్వహించిన గద్దర్ అవార్డుల జ్యూరీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో సినిమా అవార్డుల ఫంక్షన్ ఏ విధంగా నిర్వహిస్తారో అందుకు ఏమాత్రం తగ్గకుండా గద్దర్ సినిమా అవార్డుల కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. హైదరాబాదులో నిర్వహించబోయే గద్దర్ చలనచిత్ర అవార్డుల ఫంక్షన్ గురించి ప్రపంచవ్యాప్తంగా మాట్లాడుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని కమిటీ సభ్యులు, అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. గత పది సంవత్సరాలు రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ నిరాదరణకు గురైంది అన్నారు. 2011లో చలనచిత్ర అవార్డుల పంపిణీ కార్యక్రమం నిలిచిపోయి ప్రోత్సాహం కరువైంది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

2లో..

## రహదారులపై అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం

**- కమీషనర్ రంగనాథ్ హెచ్చరిక**

- ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా
- ఎవరినైనా ఆక్రమణలకు పాల్పడితే వదలమంటున్న హైడ్రా
- ప్రజావాణికి ఫిర్యాదులు, కమీషనర్ ఆదేశాలు

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాలపైన హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. అక్రమంగా భూములు కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టే వారికి నోటీసులు ఇచ్చి కూల్చివేతలకు పాల్పడుతున్నారు. హైదరాబాద్ నగర పరిధిలో సరైన అనుమతులు లేని భవనాల కూల్చివేతలు తప్పవని పదేపదే హెచ్చరిస్తున్నారు. అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు హైడ్రా అధికారులు. ముఖ్యంగా చెరువుల పరిధిలో, ఎఫ్టిఎల్ పరిధిలో చేపట్టిన నిర్మాణాలను బుల్డోజర్ లతో తొలగిస్తున్నారు. నిర్మాణాలను తొలగించకూడదని చేసే ఒత్తిడి లను లెక్కచేయకుండా హైడ్రా అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. చిన్నా, పెద్దా అన్న తేడా లేకుండా ఎవరైనా కబ్జా చేస్తే వదిలేదే లేదని తేల్చి చెప్తున్నారు. ఇటీవల హాఫీజ్ పేట,



రాయదుర్గం ప్రాంతాలలో

2లో..

## హైదరాబాద్‌లో గ్లోబల్ సదస్సు

**-సీఎం రేవంత్ రెడ్డి కీలక వీడియో సందేశం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** గతేడాది హైదరాబాద్ నగరంలో దేశంలోనే తొలిసారిగా గ్లోబల్ రైస్ సమ్మిట్-2024 నిర్వహించిన సంగతి తెలిసిందే. మరో అంతర్జాతీయ వేడుకకు తెలంగాణ ముస్తాబవుతోంది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో హైదరాబాద్ నగరం 'భారత్ సమ్మిట్ 2025'కి వేదిక కానుంది. ఈ ప్రతిష్ఠాత్మక సదస్సుకు దాదాపు 100 దేశాల నుండి 450 మందికి పైగా ప్రముఖ ప్రతినిధులు హాజరుకానుండటం విశేషం. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రత్యేక వీడియో సందేశం విడుదల చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశంలో "భారత్ సమ్మిట్ ద్వారా శాంతి, న్యాయం పట్ల భారతదేశం యొక్క

2లో..

## మహేష్ బాబుకు ఈడీ నోటీసులు

**- ఈ నెల 27న విచారణకు రావాలని ఆదేశం**

- రియల్ ఎస్టేట్ కంపెనీ కేసులో విచారణకు
- కంపెనీ ప్రమోషన్స్‌లో భాగంగా రూ. 5.9 కోట్ల పారితోషికం
- ఆయనకు ఇచ్చిన రెమ్యునరేషన్‌పై ఈడీ ఆరా

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు కొరడా ఝుళిపించారు. సమన్లు జారీ చేశారు. ఈ నెల 27వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. ఓ రియల్ ఎస్టేట్ కంపెనీకి సంబంధించిన అడ్వర్టయిజ్‌మెంట్‌లో నటించడం ఆయనకు చిక్కులను తెచ్చిపెట్టింది. హైదరాబాద్‌కు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థలు సురానా డెవలపర్స్, సాయి సూర్య డెవలపర్స్‌పై ఇటీవలే ఈడీ అధికారులు దాడలను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కంపెనీ వ్యాపార కార్యకలాపాల్లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు గుర్తించారు.



2లో..

## హైదరాబాద్ మెట్రో రైలుకు బెట్టింగ్ యాప్స్ సెగ

**- హైకోర్టులో మెట్రో సంస్థపై పిల్ దాఖలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో పలువురు టాలీవుడ్ టాప్ సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్స్ లు, యూట్యూబర్స్ పైన కేసు నమోదు చేసి వారికి నోటీసులు అందించి దర్యాప్తు చేస్తున్నారు. అయితే తాజాగా ఈ కేసులో మరో షాకింగ్ చోటుచేసుకుంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో పలువురిని విచారిస్తున్న వేళ, హైదరాబాద్ మెట్రోకు ఊహించని షాక్ తగిలింది. మెట్రో రైళ్లలోనూ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రచారాలు నిర్వహించారంటూ ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. న్యాయవాది నాగూర్‌బాబు ఈ పిల్‌ను దాఖలు చేశారు. ప్రజా రవాణా వ్యవస్థగా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన మెట్రో రైలు సంస్థ, చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్

2లో..

# ఫిజికల్ డైరెక్టర్ పదవీ విరమణ కార్యక్రమం



ఎల్లారెడ్డిపేట (ప్రశ్నా న్యూస్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్ గ్రామంలో లో 7 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న దుంపేటి రవి కుమార్ ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా పాఠశాల ఆవరణలో సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సభాధ్యక్షుడు ఎఫ్ఎసి కృష్ణ హరి స్వాగతోపన్యాసం చేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమతో ప్రధానోపాధ్యాయులకు ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. దుంపేటి రవికుమార్ ఫిజికల్ డైరెక్టర్ ఏ పాఠశాలలో పనిచేసినా ఒక ప్రత్యేకత అంకితభావం, సమయపాలనతో క్రమశిక్షణతో విధులు నిర్వహించారని వారి సేవలను కొనియాడారు. విద్యారంగం ఒక మంచి ఫిజికల్ డైరెక్టర్ ను కోల్పోయిందని 40 వసంతాల ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానం అంకితభావం రెస్పాన్సిబులిటీ తో సాగిందన్నారు. ఈ పదవీ విరమణ, షష్టిపూర్తి మహోత్సవం అనిర్వచనీయమని ఈ దంపతుల శేష జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ,సంతోషాలతో అనునిత్యం ఆనందమయంగా సాగాలని ఆకాంక్షిస్తూ ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.సన్మాన గ్రహీత దుంపేటి రవికుమార్ ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ తన 40 వసంతాల వృత్తి ప్రస్థానంలో ఎందరో విద్యార్థుల్ని జాతి గర్వించే ఉత్తములుగా ఉన్నతులుగా తీర్చిదిద్దానని, ఎక్కడ పని చేసినా ఉపాధ్యాయులు,గ్రామస్తులు పూర్తి సహాయ,సహకారాలు అందించారని,సముచితమైన అవకాశాలతో పదవులు ఇచ్చారని, నాకు సహకరించిన ఉపాధ్యాయులకు,సంఘ నాయకులకు కృతజ్ఞతలన్నారు. తర్వాత పాఠశాల ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులు,బంధువులు, మిత్రులు,శ్రేయోభిలాషులు పూలమాలలు శాలువలతో సన్మాన గ్రహీత దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులందరికి సన్మాన గ్రహీత దుంపేటి రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. విద్యార్థులతో ప్రదర్శించిన డాన్స్ లు, పాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, శ్రీనివాస్, జగన్, కదిరి శ్రీనివాస్, బాబ్జి, ప్రేమ్ సాగర్, లక్ష్మణ్, ఆంజనేయులు సి ఆర్ పి శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉదయశ్రీ, పాఠశాల ఉపాధ్యాయినిలు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మంద వీణ, సభ్యులు బోయిని రాధా, మునిగే రేణుక, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ సభకు సిద్ధమవ్వాలి

**- చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపు**

**- రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం**

**- కోనరావుపేట మండలంలో నాయకుల సమావేశం**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వరంగల్ ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, కోనరావుపేట మండలంలోని ప్రతి గ్రామం నుంచి



కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలిరావాలంటూ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు.సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఈ సభలో మన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు ప్రసంగించనున్నారని, ఇది అన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలకు ప్రేరణనిచ్చే సందర్భం అవుతుందని,అందరూ కలిసికట్టుగా వచ్చి బీఆర్ఎస్ పార్టీ బలం చాటాలని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసి, 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. సభ రోజు గ్రామ గ్రామాల్లో పార్టీ జెండాలు ఎగురవేసి, బస్సుల ద్వారా వరంగల్ తరలిరావాలని సూచించారు.ఈ సమావేశంలో మండల ప్రధాన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను నాయకులు కలిసి ఆవిష్కరించారు.

# ఆ పోలీసు అధికారుల పేర్లు రాసి పెట్టుకుంటాం

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల నిర్వహణకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, లగచర్ల భూసేకరణ వివాదంలో మహిళలపై పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. బాధ్యులైన పోలీసు అధికారులను వెంటనే విధుల్లోంచి తొలగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై తాము జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ), జాతీయ మహిళా కమిషన్‌లను ఆశ్రయించినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. మానవ హక్కుల కమిషన్ నివేదిక తర్వాత అయినా రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోని పక్షంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు. ఎన్‌హెచ్ఆర్సీ సూచించిన విధంగా ఆరు వారాల్లోగా చర్యలు తీసుకోకుంటే రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి పాత్ర ఉందని భావించాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. లగచర్లలో భూసేకరణపై హైకోర్టు స్టే విధించినప్పటికీ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కేటీఆర్ అన్నారు. దీనిని వెంటనే నిలిపివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చంద్రబాబుకు తొలి ఓటమి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భయానక వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం అక్రమాలు, అవినీతి ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని ధ్వజమెత్తారు.

## ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన జగన్

రాష్ట్రంలో ఒక భయాన్ని సృష్టించి పాలన చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని వైయస్ జగన్ ఆరోపించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా ఒక వ్యక్తిని ఇబ్బంది పెట్టడానికి, ఇరికించడానికి సాక్ష్యాలు సృష్టిస్తున్నారని, ఇందుకోసం ప్రజలను భయపెట్టి, ప్రలోభపెట్టి తప్పుడు సాక్ష్యాలు సేకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థలన్నీ దిగజారిపోతున్నాయని, దుర్మార్గపు సంప్రదాయాలకు తెరలేపారని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో అరాచకం తప్ప మరేమీ ఉండదని హెచ్చరించారు.

## అక్రమాలను కప్పిపుచ్చడానికే డైవర్షన్ పాలిటిక్స్

ప్రభుత్వం అక్రమాలు, అవినీతిని ప్రజల నుంచి దారి మళ్లించడానికే డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని జగన్ విమర్శించారు. ఎంపీ మిథున్‌రెడ్డిని అన్యాయంగా ఇరికించాలని ప్రయత్నిస్తున్నారని, చంద్రబాబు తన కాలేజీ రోజుల్లో పెద్దిరెడ్డి ఎదిరించినందుకే కక్షగట్టి ఆ కుటుంబాన్ని వేధిస్తున్నారని ఆరోపించారు. అసలు లిక్కర్ స్కామ్ ఎవరి హయాంలో జరిగిందని ప్రశ్నించిన ఆయన, తమ ప్రభుత్వం ప్రైవేటు దుకాణాలను తీసివేసి, అమ్మకాల వేళను తగ్గించి, టాక్స్‌ను పెంచి అమ్మకాలను తగ్గించామని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే స్కాంలు జరిగాయని, ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. లులూ గ్రూపునకు భూమి కట్టబెట్టడం, నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచుకోవడం వంటి ఘోరమైన దోపిడీని ఎప్పుడూ చూడలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తన ప్రభుత్వం మాదిరిగా చంద్రబాబు బటన్లు నొక్కకపోవడానికి కారణం బటన్ నొక్కితే నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్తుంది కాబట్టే, తనకు ఏమీ రాదని, అందుకే నేరుగా ఆదాయాలను దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు.

## ప్రజా సంక్షేమానికి మంగళం

తమ ప్రభుత్వంలో అమలైన పథకాలను కూటమి ప్రభుత్వం ఎందుకు రద్దు చేసిందని జగన్ ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారని, ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు వేలాది కోట్లు బకాయి పెట్టారని, లక్షలాది పెన్షన్లను తీసివేశారని, కొత్తగా ఒక్క పెన్షన్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజల తరపున నిలదీయాలని సూచించారు.భూ పందారాలు, పనుల్లో యథేచ్ఛ దోపిడి జరుగుతోందని, అంచనాలు విపరీతంగా పెంచి దోచుకుంటున్నారని విమర్శించారు. జ్యుడీషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తొలగించి దోపిడికి వీలు కల్పించారని ఆరోపించారు.

## పార్టీ పునర్నిర్మాణం, పోరాట కార్యాచరణ

వైయస్ఆర్‌సీపీ యుద్ధ వాతావరణంలో పుట్టిన పార్టీ అని, రాబోయే రోజుల్లో ప్రజల తరపున ప్రణాళికాబద్ధంగా పోరాటం చేస్తామని జగన్ ప్రకటించారు. పార్టీ పునర్నిర్మాణం వేగంగా జరుగుతోందని, జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తయ్యిందని, త్వరలో పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులు, బూత్ లెవల్ కమిటీల నియామకం జరుగుతుందని, వచ్చే ఆరు నెలల్లో పార్టీ యంత్రాంగం పూర్తి స్థాయిలో బలోపేతం కావాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంగా ఉంటేనే ప్రయోజనకరమని గుర్తు చేశారు. పీఏసీ సభ్యులు క్రియాశీలకంగా ఉండి, ప్రజల తరపున గొంతు విప్పాలని పిలుపునిచ్చారు.

## కేసులకు భయపడేది లేదు

చంద్రబాబు పెడుతున్న కేసులకు భయపడేది లేదని, తనను 16 నెలలు జైల్లో పెట్టినా ప్రజలు తమను ఆశీర్వదించారని, ఇప్పుడు ఎన్ని కేసులు పెట్టినా ప్రజలు అంతగా స్పందిస్తారని జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీకి ఉన్న విలువలు, విశ్వసనీయత, ప్రజలకు చేసిన మంచి తమను ముందుండి నడిపిస్తాయని తెలిపారు. ఈ సమావేశంలో వక్ఫ్ చట్టంపై టీడీపీ ద్వంద్వ వైఖరి, రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తుల (ధాన్యం, పెసలు, మినుములు, మిర్చి, అరటి తదితరాలు), ఆక్వా ఉత్పత్తుల ధరలు గణనీయంగా తగ్గిపోవడంపై పీఏసీ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల నష్టాలపై పార్టీ పోరాటానికి ప్రణాళిక సిద్ధం చేయాలని జగన్ సూచించారు. ప్రతి పీఏసీ సమావేశంలో ఎజెండాపై చర్చించి పార్టీకి సూచనలు చేయాలని, ఐక్యంగా ఉండి పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, ఏ సమస్య వచ్చినా అది మనది అనుకుని పరిష్కారం కోసం ప్రయత్నించాలని పీఏసీ సభ్యులకు జగన్ దిశానిర్దేశం చేశారు.

# తెలంగాణ-జపాన్ భాగస్వామ్యం

సందర్భంగా విద్య, సంస్కృతిక మార్పిడి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా: తెలంగాణ విశ్వవిద్యాలయాలు – హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మధ్య విద్య, పరిశోధనల పరస్పర సహకారం, బౌద్ధ వారసత్వం, తెలంగాణ సాంస్కృతిక ప్రదర్శనలు, పీస్ పార్క్ ప్రాజెక్టుల అభివృద్ధి, పర్యాటకం, బహుళ భాషా మార్పిడి కార్యక్రమాలు, తెలంగాణలో హిరోషిమా తరహా శాంతి కేంద్రాల స్థాపన, సంస్కృతిక కార్యక్రమాల్లో హిరోషిమా నిపుణుల సహకారం అవసరమని ప్రతిపాదించారు. ఈ పర్యటన ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక-సాంకేతిక రంగాల్లో అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంపొందించేందుకు చేస్తున్న ప్రయత్నాలు మరోసారి స్పష్టమయ్యాయి. పారిశ్రామికాభివృద్ధి, స్మార్ట్ సిటీలు, పర్యావరణ పరిరక్షణ, విద్య, పర్యాటకం వంటి విభాగాల్లో జపాన్ దేశంలోని ఉత్తమ మోడళ్లను అధ్యయనం చేసి రాష్ట్రంలో అన్వయించేలా ప్రణాళికలు రూపొందించడమే లక్ష్యంగా కనిపిస్తోంది.

# జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రదాడి

పర్యాటకులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పహల్‌గామ్ బైసరన్ లోయలో తుపాకీ కాల్పుల శబ్దం వినిపించిందని స్థానికులు వెల్లడించారు. ఇక ఆ ప్రాంతానికి కేవలం నడక ద్వారా, గుర్రాలపైన మాత్రమే వెళ్లే వీలుందని తెలిపారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోనే ఫేమస్ టూరిస్ట్ స్పాట్ అయిన పహల్‌గామ్ అడవులు, స్వచ్ఛమైన నీరు కలిగిన సరస్సులు, విశాలమైన పచ్చిక బయళ్లతో పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. అందుకే పర్యాటకులు పహల్‌గామ్ సందర్శించేందుకు ఇష్టపడుతూ ఉంటారు. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపినట్లు తెలిసింది. ఇక గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించేందుకు సైన్యం హెలికాప్టర్‌ను రంగంలోకి దించింది.

# పోలవరం, బనకచర్ల ప్రాజెక్టుల నుంచి కర్నూలులో హైకోర్టు బెంచ్ వరకు..

నాయుడు ఈ కార్యక్రమానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్‌పై న్యాయశాఖ మంత్రితో చర్చ

అనంతరం న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశం అయ్యారు. కర్నూలులో హై కోర్టు బెంచ్ అంశంపై ఆయనతో చర్చించారు. బెంచ్ ఏర్పాటుకు అవసరమైన కార్యాచరణ అమలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు అమెరికా సుంకాల కారణంగా రాష్ట్రంలో ఆక్వా రంగంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. భారతదేశ సీ ఫుడ్స్ పై విధించిన 26 శాతం సుంకాలు ఏపీలోని ఆక్వా రంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చించి ఆక్వా రైతులు నష్టపోకుండా చూడాలని కోరారు. దీని కోసం తీసుకోవాల్సిన స్వల్ప కాలిక, మధ్యస్థ, దీర్ఘకాలిక చర్యల గురించి పలు ప్రతిపాదనలు సూచించారు.

## కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాతో భేటీ

ఢిల్లీ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను అమిత్ షాకు సీఎం చంద్రబాబు వివరించి మద్దతుగా నిలవాలని కోరారు. ఏపీలో రాజ్యసభ స్థానం బీజేపీకి కేటాయించాయి కూటమి పార్టీలు. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా నివాసంలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానంపై చర్చ జరిగింది. ఆ స్థానాన్ని బీజేపీకి కేటాయించాలని అమిత్ షా కోరినట్లు తెలుస్తోంది. దీంతో ఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం బీజేపీకి కేటాయించేందుకు చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు అంగీకారం తెలిపారు. అయితే ఈ రాజ్యసభ రేసులో తమిళనాడు మాజీ బీజేపీ చీఫ్ అన్నామలై, మాజీ కేంద్రమంత్రి స్మృతి ఇరానీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ గంటి హరీశ్ మాధుర్‌తోపాటు పలువురు ఎంపీలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే సినీ పరిశ్రమకు ప్రోత్సాహం

'తెలంగాణ రాష్ట్రంలో గద్దర్ పుట్టడం మన అదృష్టం. దశాబ్దానికి ఒకరు అలాంటి మహానుభావులు పుడతారు' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కీర్తించారు. తెలంగాణ సంస్కృతి, గుండె చప్పుడును విశ్వవ్యాప్తం చేసిన మహానుభావుడు గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ సంస్కృతి భావజాలాన్ని రాష్ట్రానికి దేశానికి ప్రపంచానికి స్పష్టమైన మార్గంలో గద్దర్ ప్రచారం చేశారని వివరించారు. ఆయన బాణీని చిన్నపిల్లలు నుంచి ముసలి వారు వరకు అనుకరించారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర సాధన డిమాండ్‌తో గద్దర్ పాదయాత్ర చేసి ప్రత్యేక రాష్ట్రానికి నాంది పలికారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

## సినీ పరిశ్రమను హైదరాబాద్‌కు తరలించింది కాంగ్రెస్

ఎక్కడో ఉన్న చిత్ర పరిశ్రమను కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌కు తరలించి ప్రోత్సహించింది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. చిత్ర పరిశ్రమను తరలించి ప్రోత్సాహకాలు అందించడమే కాదు సినీ పరిశ్రమ లో పనిచేసే వారికి ఇళ్ల స్థలాలను సైతం కేటాయించాం అని గుర్తు చేశారు. సమాజంలో అభివృద్ధి, విలువలను ప్రోత్సహించేది మీడియానే. మీడియాను కాపాడుకునే బాధ్యత పాలకులపై ఉంది అని డిప్యూటీ సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలకు బాధ్యత గల ప్రభుత్వాలు బలమైన సినిమా రంగం ద్వారానే సమాజానికి సందేశం ఇవ్వాలి అని ముఖ్యమంత్రి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించి దశాబ్ద కాలంగా ప్రోత్సాహకానికి నోచుకోని సినీ రంగానికి చేయూతనివ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. భవ బంధాలు, రాగద్వేషాలకు అతీతంగా అవార్డులకు సినిమాలను ఎంపిక చేయాలని జూరీ సభ్యులను డిప్యూటీ సీఎం కోరారు. సినిమా అవార్డులతో పాటు సినీ పరిశ్రమకు కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టిన వ్యక్తుల పేరిట అవార్డులు ఇస్తున్నాం ఇవి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలి అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

# రహదారులపై అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తాం

దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక ఎమ్మెల్యే భూములను ఆక్రమించినట్లు గుర్తించి చర్యలు చేపట్టిన హైడ్రా అధికారులు ఎంతటి వారైనా ఆక్రమణలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. ఇక తాజాగా హైడ్రా కమిషనర్ ఏ.వి రంగనాథ్ నగరంలోని ఆక్రమణలకు పాల్పడే వారికి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంలోని లేఅవుట్లు, నివాస ప్రాంతాలలో రహదారులకు అడ్డంకులు కలిగిస్తే కూల్చివేస్తామని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

కొంతమంది రహదారులపైన గోడలు నిర్మించి, రాకపోకలకు అడ్డంకులు కలిగిస్తున్నారని, ప్రజా స్థలాలను ఆక్రమిస్తున్నారు అని ప్రజావాణి కార్యక్రమంలో అందిన ఫిర్యాదులతో కమిషనర్ అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రజల అవసరార్థం ఇచ్చిన ప్రజా స్థలాలను కూడా ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని కొందరు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చేసిన ఫిర్యాదుకు కమిషనర్ స్పందించారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రహదారులు, ఫుట్ పాత్ లపై ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే కూల్చివేతలు తప్పవని హెచ్చరించారు. 2024 జూన్ నెలలో హైడ్రా కూల్చివేతలు ప్రారంభం అయిన నాటి నుండి నేటివరకు అనేక ప్రాంతాలలో హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి.అయితే ఆక్రమణలకు పాల్పడిన వారే కాక, తెలీక కొనుక్కున్న సామాన్య , మధ్య తరగతి ప్రజలు కూడా హైడ్రా కూల్చివేతలతో నిరాశ్రయులయ్యారు.

# హైదరాబాద్ మెట్రో రైలుకు బెట్టింగ్ యాప్స్ సెగ

న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.ఈ వ్యాజ్యంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) సహా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కూడా ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది. బెట్టింగ్ యాప్‌ల బారిన పడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది యువత ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం తీవ్రత సంతరించుకుంది. ఇప్పటికే ఈ కేసులో భాగంగా పలువురు సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, యూట్యూబర్‌లపై పోలీసులు కేసులు నమోదు చేసి, కొందరికి నోటీసులు జారీ చేయగా, మరికొందరిని విచారించిన విషయం తెలిసిందే. తాజాగా మెట్రో రైలు సంస్థపై పిల్ దాఖలు కావడం గమనార్హం.

# మహేష్ బాబుకు ఈడీ నోటీసులు

ఆదాయపు పన్ను ఎగవేత సహా మనీలాండరింగ్ జరిగినట్లు గుర్తించారు.సాయి సూర్య డెవలపర్స్ అడ్వర్టయిజ్‌మెంట్‌లో నటించినందుకు మహేష్ బాబుకు ఆ సంస్థ యాజమాన్యం 5.9 కోట్ల రూపాయల రెమ్యునరేషన్ ఇచ్చినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ రెమ్యునరేషన్‌లో రెండున్నర కోట్ల రూపాయలు మనీలాండరింగ్ ద్వారా కంపెనీ యాజమాన్యం మహేష్ బాబుకు ఇచ్చిందనే ఆరోపణలు ఉన్నాయి. దీనికి సంబంధించిన పక్కా ఆధారాలు లభించడంతో మహేష్ బాబును విచారించాలని నిర్ణయించుకున్నారు. మనీలాండరింగ్ ద్వారా నగదు లావాదేవీలు జరపడం నేరం. ఇందులో వాస్తవం ఎంత అనేది మహేష్ బాబును విచారించి తెలుసుకోవాలని అధికారులు భావిస్తోన్నారు. సాయి సూర్య డెవలపర్స్‌కు మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడం, అడ్వర్టయిజ్‌మెంట్లల్లో నటించడం చూసి, చాలామంది పెట్టుబడులు పెట్టారని ఈడీ అధికారులు అనుమానిస్తోన్నారు. ఈ రియల్ ఎస్టేట్ సంస్థలో అక్రమాలు జరుగుతున్నాయనే విషయం తెలియక పెట్టుబడులు పెట్టారని చెబుతున్నారు.ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చిన తరువాత భాగ్యనగర్ ప్రాపర్టీస్ లిమిటెడ్ డైరెక్టర్ నరేంద్ర సురానా, సాయి సూర్య డెవలపర్స్ యజమాని కే సతీష్ చంద్ర గుప్తా, మరికొందరిపై తెలంగాణ పోలీసులు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. మనీలాండరింగ్ దర్యాప్తును ప్రారంభించింది. అనధికార లేఅవుట్లలో ప్లాట్లను అందించడం, ఒకే ప్లాట్‌ను పలుమార్లు విక్రయించడం, తప్పుడు రిజిస్ట్రేషన్ హామీలు ఇవ్వడం ద్వారా కొనుగోలుదారుల నుండి ఈ రెండు సంస్థలు అడ్వాన్స్‌గా కోట్ల రూపాయలను వసూలు చేశాయని అంటున్నారు. సాయి సూర్య ప్రాజెక్టులకు మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించడం వల్ల ఈ వెంచర్ వెనుక ఉన్న మోసాల తెలియక చాలా మంది పెట్టుబడి పెట్టారని, అడ్వర్టయిజ్‌మెంట్ల ద్వారా వారిని మహేష్ బాబు ప్రభావితం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. మహేష్ బాబుకు సంస్థ యాజమాన్యం రెమ్యునరేషన్ చెల్లించిన విధానం వివాదాలకు కారణమైంది. ఆయనను ఈడీ ముందు నిలబెట్టేలా చేస్తోంది. దీనిపై నిఘా వేసింది ఈడీ. ఏప్రిల్ 16వ తేదీన జరిగిన సోదాల సందర్భంగా 100 కోట్ల రూపాయల మేర అనుమానాస్పద లావాదేవీలు ఉన్నట్లు ఈడీ తెలిపింది.

# హైదరాబాద్‌లో గ్లోబల్ సదస్సు

గొప్ప వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేయబోతున్నాం. ప్రపంచవ్యాప్తంగా న్యాయాన్ని అందించడంలో తెలంగాణ రాష్ట్రం వేస్తున్న ఒక ముఖ్యమైన అడుగుగా ఈ కార్యక్రమ నిర్వహణను మేము భావిస్తున్నాము. ప్రపంచంలోని మేధావులు, థింక్ ట్యాంక్‌లు, సమాజంలో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్న నాయకులు అందరూ ఒకే వేదికపైకి రానున్నారు. నిరంతరం చైతన్యంతో నిండి ఉండే హైదరాబాద్ నగరంలో 'భారత్ సమ్మిట్' నిర్వహించడం మాకు ఎంతో గర్వకారణం" అని పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌ను అలీన ఉద్యమానికి పునాది వేసిన చారిత్రక బాండుంగ్ సమావేశం70వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్నారు. అలీన ఉద్యమం ప్రపంచ శాంతి, సహకారం, స్వతంత్ర విదేశాంగ విధానాలను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించింది.

ఈ రెండు రోజుల పాటు జరిగే సదస్సుకు భారత జాతీయ కాంగ్రెస్ (ఏఐసీసీ) అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. అంతేకాకుండా దాదాపు వందకు పైగా వివిధ దేశాల ప్రగతిశీల రాజకీయ పార్టీల ప్రతినిధులు, 40 నుండి 50 మంది వరకు ఆయా దేశాల మంత్రులు 50 మంది సెనేటర్లు పార్లమెంట్ సభ్యులు, అనేక రాజకీయ పార్టీల అధ్యక్షులు వివిధ రంగాలకు చెందిన దాదాపు వంద మంది నిపుణులు ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొననున్నారు. ఈ సదస్సులో పలువురు ప్రముఖ నేతలు కీలక ప్రసంగాలు చేయనున్నారు. 'గ్లోబల్ జస్టిస్ అందించడం' అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సమ్మిట్ జరగనుంది.

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం క్షీణించడం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, సంక్లిష్టమైన భౌగోళిక, రాజకీయ మార్పులు వంటి అనేక ప్రపంచ సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనడంపై ఇందులో ప్రధానంగా చర్చిస్తారు. ఈ సమ్మిట్ ఆర్థిక, సామాజిక , రాజకీయ సమాచార న్యాయం వైపు ఒక స్పష్టమైన మార్గాన్ని సూచిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచ సహకారం, సామాజిక న్యాయం, సమానత్వం.. మరింత మెరుగైన భవిష్యత్తును నిర్మించడానికి ప్రపంచ నాయకులు ఈ సమ్మిట్ ద్వారా ఏకమవుతారని వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మాజీ విదేశాంగ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సమ్మిట్ ప్రపంచ సవాళ్లకు ప్రతిస్పందనగా భారత జాతీయ కాంగ్రెస్ దూరదృష్టిని తెలియజేస్తుందని స్పష్టం చేశారు.

# తారకరామా తీర్ధసాగర్‌ను పూర్తిచేస్తాం

**- త్రాగునీరు, పారిశ్రామిక అవసరాలకు ప్రాజెక్టు కీలకం**
**- జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు**
**- ప్రాజెక్ట్ బ్యారేజ్ పనులను పరిశీలించిన మంత్రి**

**విజయనగరం :** తారకరామా తీర్ధసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గుర్ల మండలం ఆనందపురం వద్ద నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు బ్యారేజ్ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ముందుగా ప్రాజెక్టువద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను, ప్రాజెక్టు మ్యాపులను తిలకించారు. ప్రాజెక్టు ఇంజనీర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బ్యారేజ్‌ను పరిశీలించారు. ప్రజలనుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విజయనగరం పట్టణాన్ని త్రాగునీరు, భోగాపురం విమానాశ్రయానికి నీటి అవసరాలను తీర్చడమే కాకుండా, సుమారు 20వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే తారకరామ తీర్ధసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో బ్యారేజ్ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ, గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. నిర్వహణ సైతం చేపట్టకపోవడంతో, ప్రాజెక్టు గేట్లు, ఇతర నిర్మాణాలు తుప్పుపట్టిపోయాయని తెలిపారు. ప్రాజెక్టు డైవర్షన్ కెనాల్ 60శాతం, సొరంగం పనులు 20 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. సుమారు 2.7 టిఎంసిల నీటిని నిల్వ ఉంచే రిజర్వాయర్ మట్టిగట్టు నిర్మాణ పనులు 60శాతం మేరకు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అలాగే ఆర్ అండ్ ఆర్ క్రింద దాదాపు రూ.175 కోట్లు పెండింగ్ ఉందని, దానిని చెల్లిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించి, వాటిని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఉజ్వల భవిష్యత్ ఉండే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి సుమారు రూ.807 కోట్లు అవసరమని అంచనా వేశామని, ఆలస్యం అయితే ఈ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రం ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని, అయినప్పటికీ నిధులను సమీకరించి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఒక్క నీటిపారుదల శాఖకు సంబంధించే సుమారు 18,000 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఒకవైపు బకాయిలు తీరుస్తూ, అప్పులకు వడ్డీలు కడుతూ, రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగించాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. తారకరామా తీర్ధసాగర్ ప్రాజెక్టు కోసం మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు చేసిన కృషిని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఈ పర్యటనలో నెల్లిమర్ల, రాజాం ఎంఎల్ఏలు లోకం నాగమాధవి, కోండ్రు మురళీమోహన్, మార్కెఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, తారకరామ తీర్ధసాగర్ ఎస్ఈ స్వర్ణకుమార్, ఆర్‌డిఓలు సత్యవాణి, డి.కీర్తి, టిడిపి నాయకులు కిమిడి నాగార్జున, కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ప్రాజెక్టు డిఈలు, ఏఈలు, ఇతర అధికారులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం గెలుపును అడ్డుకుంటాం

**హైదరాబాద్** స్థానిక సంస్థల ఎన్నికల్లో రజాకార్ల వారసుల గెలుపును అడ్డుకునేందుకు నగర పరిధిలోని కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బిజెపి సికింద్రాబాద్ అధ్యక్షులు భరత్ గౌడ్ అన్నారు. సంఖ్యా బలాన్ని సాకుగా చూపి టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు ఎంఐఎం కు మద్దతుగా నిలిచేందుకు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వెనకడుగు వేయడం ఎంతవరకు సమంజసం అనేది తమను తాను ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో మళ్లీ ప్రజల్లోకి వెళ్లి ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలంటూ ప్రజలకు ఏ ముఖం పెట్టుకొని పిలుపునిస్తారని ప్రశ్నించారు.

## సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన

# తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు

**హైదరాబాద్ :** సివిల్స్ ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు సత్తా చాటారు. ఎట్టబోయిన సాయి శివానికి 11వ ర్యాంకు వచ్చింది. ఇక బన్నా వెంకటేశ్ 15వ ర్యాంకు సాధించాడు. అభిషేక్ శర్మకు 38వ ర్యాంకు, రావుల జయసింహారెడ్డికి 46వ ర్యాంకు, శ్రవణ్‌కుమార్ రెడ్డికి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్‌కు 68వ ర్యాంకు, ఎన్ చేతనరెడ్డికి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివగణేష్ రెడ్డికి 119వ ర్యాంకు వచ్చాయి.యితే ఈసారి టాప్-10 జాబితాలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు ఒక్కరు కూడా లేరు. శక్తి దూబే అనే అభ్యర్థికి ఫస్ట్ ర్యాంకు వచ్చింది. ఆ తర్వాత హర్షిత గోయెల్, డోంగ్రే అర్చిత్ పరాగ్, షా మార్గి చిరాగ్, ఆకాశ్ గార్గ్, కోమల్ పూనియా వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు ర్యాంకులు సాధించారు. ఆయుషి బన్సల్, రాజ్‌కృష్ణ ఝా, ఆదిత్య విక్రమ్ అగర్వాల్, మయాంక్ త్రిపాఠిలు వరుసగా 6 నుంచి 10 ర్యాంకులు దక్కించుకున్నారు.కాగా కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్‌లో సత్తాచాటిన వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు.తాజాగా తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

## అనురాగ్, అరిజోనా యూనివర్శిటీల మధ్య ఒప్పందం

**హైదరాబాద్** ప్రపంచ స్థాయి విద్యను మన విద్యార్థులకు అందించేందుకు ఆరిజోనా యూనివర్శిటీ, అనురాగ్ యూనివర్శిటీల మధ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ విశ్వవిద్యాలయం చైర్మన్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ అమీర్పేటలోని హోటల్ మ్యారీగోల్డ్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఈ రెండు యూనివర్సిటీల మధ్య జరిగిన ఒప్పందాని(ఎంఓయూ)కి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆరిజోనా యూనివర్సిటీతో అనురాగ్ విశ్వవిద్యాలయం ఒప్పందం చేసుకుందని పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆరిజోనా యూనివర్శిటీలో వివిధ దేశాలకు చెందిన దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, అందులో లక్ష మంది అక్కడి క్యాంపస్లోనే ఉంటున్నారని తెలిపారు. 200 పైచిలుకు కోర్సులను అందజేస్తున్న ఆరిజోనా యూనివర్శిటీలో చదువుకోవాలనే కలను నెరవేర్చడం కోసం అనురాగ్ యూనివర్శిటీ ఒప్పందం చేసుకుందని పేర్కొన్నారు. ఇక్కడ రెండు సంవత్సరాలు బీటెక్ చేసి మిగిలిన రెండు సంవత్సరాలు ఆరిజోనా చదువుకునే అవకాశం ఉందని, అలాగే ఇక్కడ సంవత్సరం పాటు ఎంటెక్ చేసి మరో సంవత్సరం ఆరిజోనాలో చదువు పూర్తి చేసి అక్కడి డిగ్రీ అందుకునే అవకాశం ఉందని వివరించారు.

## ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో

# పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం



**మణుగూరు** ధరిత్రి దినోత్సవ స్ఫూర్తితో మొక్కలు నాటడం వాటిని పరిరక్షించడం ప్రజల్లో అవగాహన కల్పించడం దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించడం సముచితమని సింగరేణి ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు అన్నారు ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం నాడు సింగరేణి సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో కొండాపురం సి ఎస్ పి రైల్వే సైడింగ్ ఆవరణలో సి ఎస్ పి ఇన్ చార్జ్ డీజీఎం వి మదన్ నాయక్ తో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యం చేయడం ఫలితంగా మానవాళి ఎనలేని మూల్యాన్ని చెల్లించు కుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సందర్భం ఏదైనా ఎండి బలరాం నాయక్ స్ఫూర్తితో సివిల్ డిపార్ట్మెంట్ ప్రోత్సాహంతో ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం స్ఫూర్తిదాయక కార్యక్రమంగా నిర్వహిస్తున్న సింగరేణి రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను ఆయన అభినందించారు అదేవిధంగా పీవీ కాలనీ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆవరణలో ఉప ముఖ్య వైద్యాధికారిణి మేరీ కుమారి ముఖ్య అతిథిగా వైద్యులతో కలిసి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సివిల్ సూపర్డెంట్ ఇంజనీర్ పాత్రుడు, సింగరేణి వైద్యులు డాక్టర్ పి శేషగిరిరావు , డాక్టర్ తాళ్లూరి సురేష్, డాక్టర్ ఇన్నయ్య, సివిల్ సూపర్వైజర్లు నవీన్ కుమార్, వత్సవాయి రవి వర్మ, సింగరేణి సేవా సమితి సభ్యులు ఎస్డి నాసర్ పాషా, కార్యక్రమ సమన్వయకర్త ఏ మంగీలాల్, రైల్వే కాంటాక్ట్ కార్మికులు యు శివరామకృష్ణ, కే గురుమూర్తి, జి నాగేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికులు, ఏ ఉత్తర కుమారి, ఏ ఉమామహేశ్వరి, జి కాంతమ్మ, సిహెచ్ రేణుక సింగరేణి సెక్యూరిటీ గార్డ్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు

## అధికారులు సమన్వయంతో

# పుష్కర పనులు చేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి** సరస్వతి పుష్కరాలు మన జిల్లాలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మక పుష్కరాలు కావడంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ, ఆర్టీసీ వంటి వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఇప్పటికే పనుల షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత అన్ని పనులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గోదావరి నదిలో నీటి సామర్థ్యం నిశితంగా గమనిస్తూ ఉండాలని తెలిపారు. గడిచిన 21 రోజుల నుండి నీటి సామర్థ్యాన్ని పరిశీలిస్తున్నామని, 13 సెంటి మీటర్లు నీరు తగ్గినట్లు తెలిపారు. గత మే నెలలో గోదావరి నీటి మట్టం 94 మీటర్ల 540 సెంటి మీటర్లు ఉన్నట్లు తెలిపారు. నీటి సామర్థ్యాన్ని పర్యవేక్షణ చేస్తుండాలని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్, డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి మహేష్, దేవస్థానం డిఈ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**జయశంకర్ భూపాలపల్లి** రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంగా మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు నివాసంలో గ్రామానికి చెందిన నాయకులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డును రద్దు చేయండి

**- ముస్లిం పర్సనల్ లా బోర్డు రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రజా సూచన**

**కొండపల్లి** ఇబ్రహీంపట్నంలో పేద ముస్లిం సమాజానికి ఉపయోగపడని వక్ఫ్ బోర్డు అవసరం లేదని, వెంటనే వక్ఫ్ బోర్డును రద్దు చేయాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు అల్తాఫ్ రజా కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

వందల సంవత్సరాల నుంచి తమ పూర్వీకులకు సంబంధించిన భూములను 1958లో బలవంతంగా సర్వే చేసి 1962 గజిట్ లో చేర్చారన్నారు. అప్పటి ప్రభుత్వం చేసిన తప్పుడు నిర్ణయాలతో తమ భూములను రక్షిస్తామని మాయమాటలు చెప్పి మాఫియాలకు, ఆక్రమణదారులకు అనుకూలంగా ఉండే విధంగా చట్ట సవరణలు ఇవ్వడంతో ముస్లిం సమాజం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకీ పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ముస్లిం సమాజం, పేద ముస్లిం మైనార్టీలకు ఏమాత్రం లాభం చేయని వక్ఫ్ వ్యవస్థను ఎందుకు రద్దు చేయకూడదని ఆయన ప్రశ్నించారు. పేద ముస్లిం ఆడపిల్లల పెళ్లిళ్లు, పేద ముస్లింల చదువులు, సంక్షేమానికి ఉపయోగపడని వక్ఫ్ బోర్డు అవసరం లేదన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరో సారి ఘాటు వ్యాఖ్యలు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్... రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో మాజీమంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. పేరు తీయకుండా ఎమ్మెల్యే సంజయ్ పై హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ లోకి స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చావ్. అభివృద్ధి ముసుగు తొడిగి పార్టీ లోకి వచ్చావ్ . నా కన్నా నీకు ఎక్కువ అనుభవం ఉందా అని ప్రశ్నించారు. ఏం.. నాకు అభివృద్ధి చేత కాదా . నీలాగా నేను నియోజకవర్గం లో పోటీ పడలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎం ల తో పోటీ పడ్డా . అప్పటి వైస్సార్ కు దీటుగా పని చేశా. పులివెందులలో ఏం ఉంటే.. జగిత్యాల కు అవే తెచ్చా . నడిచే వాళ్ళ కాళ్ళ లో కట్టెలు పెడతావా . ఏందీ నువ్వు ఇక్కడ చేసేదని అన్నారు.

# కర్రి గుట్టల వైపు కగార్ ఆపరేషన్..

**- కర్రి గుట్టల పై భారీగా మోహరించిన భద్రత బలగాలు..**

**ములుగు** ములుగు ఛత్తీస్ ఘడ్ సరిహద్దుల్లోని కర్రి గుట్ట అటవీ ప్రాంతంలో టెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది.ములుగు జిల్లా వెంకటాపురం మండలం కర్రి గుట్ట అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారనే సమాచారం తో సుమారు 3 వేల మంది పోలీసు భద్రత బలగాలు కర్రి గుట్ట అటవీ ప్రాంతాన్ని చుట్టూ ముట్టారు.అటు ఛత్తీస్ ఘడ్ లో వరుసగా జరుగుతున్న ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు తప్పించుకుని తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లోకి వస్తున్నారని ఈ నేపథ్యంలోనే మావోయిస్టులు కర్రి గుట్టల వైపు వచ్చారని పక్కా సమాచారంతో పోలీస్ భద్రత బలగాలు కర్రి గుట్టలను చుట్టి ముట్టారు.మరో పక్క మావోయిస్టులు ఇప్పటికే కర్రి గుట్టల చుట్టూ మందు పాత్రలు అమర్చినట్లు,ఆదివాసులు ఎవరు కూడా కర్రి గుట్టల వైపు వెల్ల వద్దని హెచ్చరికలు జారి చేశారు. అటు ఛత్తీస్ ఘడ్ పోలీసులు ,మరో వైపు తెలంగాణ పోలీసులు కర్రి గుట్టలను చుట్టూ ముట్టడం తో ఏ క్షణాన ఏమి జరుగుతుందో అనే టెన్షన్ వాతావరణం నెలకొంది.

## పెద్దమ్మ గుడి పాలక మండలి

# ప్రమాణ స్వీకారం లో ఉద్రిక్తత..

**- కిరోసిన్ పోసుకుని ఇద్దరు యువకులు ఆత్మహత్యాయత్నం**

**భద్రాద్రి కొత్తగూడెం** పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిపాలక మండలి ప్రమాణ స్వీకారం వద్ద ఉద్రిక్తిత చోటుచేసుకుంది. ప్రమాణ స్వీకారాన్ని వద్దంటూ అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యయత్నం చేసారు. భద్రాద్రి జిల్లా పాల్వంచ మండల పరిధిలో జగన్నాధపురం లో ఉన్న పెద్దమ్మ తల్లి గుడికి ఇటీవల కొత్త పాలక మండలి నియమించారు. జిల్లాలో ఇద్దరు మంత్రులు చేరో కమిటీని వేసుకున్నారు.

ఈ కమిటీలు స్థానికేతరుడికి పెద్దమ్మ గుడి చైర్మన్ పదవిని కట్టబెట్టడంతో స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రమాణస్వీకారం జరిగే సమయంలో కూడా యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యకు పాల్పడే క్రమంలో ప్రమాణస్వీకారాన్ని వాయిదా వేశారు. మళ్లీ అదే కార్యక్రమాన్ని మంగళవారం కొనసాగించే ప్రయత్నం చేయటంతో ప్రమాణ స్వీకారం వద్ద యువకులు కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.. పోలీసు బందోబస్తు నడుమ ప్రమాణ స్వీకారం జరిపించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు.. కాంగ్రెస్ లోనే రెండు వర్గాలు ఉండటంతో ఈ వ్యవహారం రచ్చకెక్కింది..

## కర్రిగుట్టలో పోలీసుల

# మోహారింపు తొలగించాలి

**ములుగు** ములుగు కర్రిగుట్టలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కాల్పులను నిలిపివేయాలని పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఎలాంటి ఎన్కౌంటర్ జరిగిన దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఆయుధాలు పట్టుకున్నారనే నెపంతో ప్రజలను చంపేస్తారా. సంఘటనపై స్థానిక మంత్రి సీతక్క తక్షణమే స్పందించాలి.

అమిత్ షా ఆపరేషన్ లో భాగంగానే ఊసురులో, కర్రెగుట్టలో కేంద్ర బలగాలు చుట్టుముట్టాయి. ఇప్పటికైనా బూటకపు ఎన్కౌంటర్ లు ఆపేయాలి. ఇప్పటికే జరిపిన పలు ఎన్కౌంటర్ లలో 14 మంది చనిపోయారు. ఇప్పటికే మోహరించిన బలగాలను తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకొని శాంతి చర్చలు జరపాలని అన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో రోడ్డెక్కిన ధాన్యం రైతులు

**సిరిసిల్ల** గంభీరావుపేటలో రైతులు దారికి అడ్డంగా ధాన్యం బస్తాలు వేసి ఆందోళనకు దిగారు. ధాన్యం సరిగా కొనుగోలు చేయడం లేదని... కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం లేదని నిరసనకు దిగారు. ధాన్యం బస్తాలు, ధాన్యం రోడ్డుపై పోసి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. కలెక్టర్ రావాలని నినాదాలు చేసారు. అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేసారుఎ. కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి నెలరోజులవుతున్న కొనుగోలు చేసిన 2వేల బస్తాల ధాన్యం వర్షానికి తడిసిందనిమండిపడ్డారు. ధాన్యం తడిస్తే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. ధాన్యం తడిస్తే సంచికి 10 కిలోలు కట్ చేస్తారని ఆ నష్టం రైతు ఎందుకు భరించాలని ఆందోళన చేసారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు చేసి సత్వరమే తరలించాలని డిమాండ్ చేసారు. పోలీసుల జోక్యంతో రైతులు ఆందోళన విరమించారు. ధాన్యం కొనుగోలు పై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## పలుమార్లు విన్నవించుకున్న

# పట్టించుకోని విద్యుత్ అధికారులు

**- ఏదైనా ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరా - కాలనీవాసుల మొరా**



**కౌతాళము** పలుమార్లు విన్నవించుకున్న విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదని కంప్లైంట్ పై అధికారులకు ఫిర్యాదు చేసిన మేము కంప్లైంట్ తీసుకుంటున్నామని ఐడి నెంబర్ ఇచ్చారు. ఎట 2501130119 ఏఇ అధికారులకు పలుమార్లు చెప్పిన ప్రయోజనం లేకపోయిందని కాలనీవాసులు వాపోతున్నారు. వివరాలకు వెళితే కుంటానహల్ గ్రామం లో ఉర్దూ స్కూల్ బావి దగ్గర ఎర్త్ వైర్ గాలివానలకు పలుమార్లు విద్యుత్ వైర్లు తెగిపోతున్నాయని శాశ్వత పరిహారం చూపమని ఎన్నోసార్లు పలుమార్లు విన్నవించిన అధికారులు మాత్రం వచ్చి అదే వైరిని తగిలించి ప్యాచ్ అంటించి వెళ్తున్నారే గాని కొత్త వైర్లు వేయడానికి సంకోచించడం లేదని. కనీసం ఎర్త్ వైర్ కు నీళ్ళు కూడా పోయడం లేదని ఏ క్షణాన ఏమవుతుందని భయంతో బిక్కుబిక్కుమంటున్నామని కాలనివాసులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపుతారని .సదకాలి. జాకిర్. మొహమ్మద్ బజీవి. ఇసుఫ్. శర్మస్ వాలి. షేక్షవాలి అబ్దుల్లా కోరుచున్నారు.

## మెగా డీఎస్సీ పేరుతో

# జగన్ యువతకు మోసం చేశారు

**- బద్వేలు నియోజకవర్గ కూటమి నాయకుడు సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేలు** వైసీపీ హయాంలో మెగా డీఎస్సీ పేరిట నిరుద్యోగ యువతను మాజీ సీఎం జగన్ మోసం చేశారని బద్వేలు నియోజకవర్గ. కూటమి నాయకుడు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు డీఎస్సీ నోటిఫికేషన్ పై తొలి సంతకం చేసి నిరుద్యోగులకు న్యాయం చేశారన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 6 వేలు డీఎస్సీ ఇస్తానని నమ్మించి మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన మాట ప్రకారం 16 వేల డీఎస్సీ పోస్టులను విడుదల చేశామన్నారు. . కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలలలోనే ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. పాస్టర్లకు ఐదు వేలు, ఆర్చిలకు 10 వేలు జీతం పెంచడం జరిగిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని దాన్ని సరిదిద్దుతూ సంక్షేమం అభివృద్ధిని కొనసాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో డీఎస్సీ పోస్టు అత్యధిక రావడం సంతోషకరమన్నారు.బి

## వైభవంగా విగ్రహం ప్రతిష్ట మహోత్సవం



**బద్వేలు** బద్వేలు పట్టణం మైదుకూరు రోడ్డు లోని శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణంలో సోమవారం నుండి గురువారం వరకు వైభవంగా శ్రీ తెస్తాలే కార్య సిద్ధి వినాయక స్వామి నూతన విగ్రహా ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమాన్ని శ్రీరామ కవచం శివరామకృష్ణ శర్మ రాయి పెద్ది సుబ్బరామ శర్మ బోయలకుంట్ల సుబ్బ నరసయ్య స్వామి, ప్రభాకరయ్య స్వామి, అన్నదానం సుబ్రహ్మణ్యం శర్మ, కృష్ణ పార్టీ లక్ష్మీనారాయణ శాస్త్రి ఎస్ చరణ్ శర్మ ఆధ్వర్యంలో విగ్ర ప్రతిష్ట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరిగింది స్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్య ప్రముఖులు యాదాల కృష్ణమూర్తి, పెద్ది శెట్టి పిండి లక్ష్మయ్య, కొలిశెట్టి రమేష్, ప్రిన్సిపాల్ చిన్ని బసవయ్య, పరిటాల వెంకటసుబ్బయ్య, సముద్రాల రఘురామయ్య,వి, వి , రమణ తో పాటు పలువురు ప్రముఖులు, వ్యాపారస్తులు విగ్ర ప్రతిష్ట మహోత్సవంలో స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ,తో పాటు పలువురు కమిటీ సభ్యులు పలువురికి ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు

## కరాటే క్రీడాకారులకు

# శాప్ ఛైర్మన్ అభినందన

**తిరుపతి:** ఢిల్లీ వేదికగా మే 15వ తేదీ నుంచి జరగనున్న 5వ జాతీయ జూ-జిస్టు కరాటే పోటీల్లో పాల్గొననున్న తిరుపతి చింతకాయల వీధికి చెందిన క్రీడాకారులను శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు అభినందించారు.

తిరుపతి డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ కార్యాలయంలో కరాటే మాస్టర్ డీసీఎస్ నాయుడు సమక్షంలో క్రీడాకారులు డి.విష్ణుప్రియ, డి.విద్యశ్రీ, డి.ఈర్షిత శ్రీ, డి.అభినార్ లు శాప్ ఛైర్మన్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడతూ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక పతకాలు సాధించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ : నిర్మల**



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో గల 1,2 వ అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో మంగళవారం పోషణ పక్షం లో భాగంగా అన్నప్రాసన కార్యక్రమం, ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ నిర్మల మాట్లాడుతూ చిన్నారులకు ఆటా పాటలతో విద్యను అభ్యసించేందుకు అంగన్వాడీ కేంద్రాలే నిలయమని,ప్రైవేట్ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు గల వ్యత్యాసాన్ని క్షుణ్ణంగా వివరించారు.అనంతరం చిన్నారుల తల్లులతో చిన్నారుల స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజేశ్వరి, పుష్పలత, ఆశా కార్యకర్త కల్లెపల్లి భారతి, అంగన్వాడీ ఆయాలు బొడ్డు వసంత, గంగిపల్లి రాజవ్వ, చిన్నారుల తల్లులు దండు విజయలక్ష్మి, బరిగె అనూష ,కల్లెపల్లి రజిత, పూజ, నేరేళ్ల స్వప్న, శ్రీలేఖ, అనిత, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సారధ్యంలో వేములవాడ యువకుడి అదృశ్యానికి తెర



వేములవాడ, (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని బద్ది పోచమ్మ వీధి కి చెందిన తుమ్మనపెల్లి ఈశ్వర్ అనే యువకుడు ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ కావడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. ఈశ్వర్ మానసిక భారం దృష్ట్యా ఇంటి నుండి వెల్లిపోయాడు. ఈ సంఘటనపై పోలీసు స్టేషన్లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. వేములవాడ పట్టణ పోలీసుల చొరవ, నిష్ట, సమర్థత కారణంగా తక్కువ సమయంలోనే విద్యార్థి ఆచూకీ కనుగొన్నారు. ఈ సంఘటనలో, వేములవాడ పోలీసులు సమగ్ర విచారణ, తక్షణ స్పందనతో ఈశ్వర్ ను సురక్షితంగా తన కుటుంబ సభ్యులకు అందించారు. వారి ప్రవర్తన నిజమైన పోలీసుల ధైర్యాన్ని, విధుల పట్ల అంకితభావాన్ని నిరూపిస్తుంది.

# 10వ తరగతి ఫలితాలలో విద్యార్థులకు ఆత్మ విశ్వాశాన్ని నింపాల్సిన బాధ్యత మనదే

**కిరణ్ కుమార్ కాందారి కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, సింగరేణి లైజనింగ్ అధికారి**



మంచిర్యాల(ప్రశ్న న్యూస్) 10వ తరగతి ఫలితాలు విడుదల చేయబోతున్న ఈ సందర్భంలో ప్రతి తల్లి, తండ్రి మీ పిల్లలలో ఆత్మ విశ్వాశాన్ని నింపాల్సిన బాధ్యత మనదే అనే గుర్తించుకోండి. రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి ఫలితాలు విడుదల అయిన తరువాత ఇది కొన్ని కుటుంబాల్లో ఆనందానికి కారణమవుతుంటే, మరికొన్ని చోట్ల విద్యార్థులు తాము ఆశించిన ఫలితాలు సాధించలేదని తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకం. ఫలితాలపై తల్లిదండ్రులు తీసుకునే స్పందనే విద్యార్థుల మానసిక స్థితిని నిర్ణయిస్తుంది. మార్కులు తక్కువ వచ్చాయని పిల్లలను మందలించడం, ఇతరులతో పోల్చడం, భవిష్యత్తుపై ఒత్తిడి తేవడం వంటి చర్యలు పిల్లల్లో నిరాశను పెంచి ఆత్మహత్యయొక్క ఆలోచనల దాకా తీసుకెళ్లే ప్రమాదం ఉంది.

### ఫలితాలను శాంతంగా స్వీకరించండి

ఫలితాల రోజున పిల్లలకి భయం లేకుండా మాటలతో ధైర్యం చెప్పాలి. ఇదే జీవితం కాదు, ఇంకా అవకాశాలు ఉంటాయని ఎలాంటి అభద్రత భావం వాళ్ళకి కలవకుండా ఇలాంటి పరిస్థితుల్లో అయినా తమ తల్లిదండ్రులు తమకు అండగా కుటుంబ సభ్యులు స్నేహితులు ఉంటారు అనే విధంగా వారు ధైర్యంగాఉండండి అని కిరణ్ కుమార్ కాందారి సింగరేణి లైజనింగ్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు

# వేసవి దృష్ట్యా జరిగే దొంగతనాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి

**- పోలీసు శాఖ సూచనలు పాటించి దొంగతనాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి**

**- అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి: ఎస్పీ మహేష్ బి. గితే**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) వేసవిలో పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు, ఇంటి బయట నిద్రించేవారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ ప్రజలకు తెలియజేశారు. వేసవి కాలంలో జరిగే చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేయడం జరుగుతుందని, రాత్రి వేళల్లో గ్రామాల్లో పట్టణాల్లో పెట్రోలింగ్ ముమ్మరం చేస్తున్నామని, ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఊరికి వెళ్తున్నప్పుడు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇంట్లోని బంగారు అభరణాలు, నగదును భద్రపర్చుకోవాలని, బ్యాంక్ లాకర్లో భద్రపర్చుకోవడం క్షేమాం అని అన్నారు. వేసవి దృష్ట్యా ఇంటి బయట నిద్రించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు లేకుండా చూసుకోవాలి అదేవిధంగా ఆదమరచి నిద్రపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బీరువా తాళాలు ఇంటిలోనే ఉంచకుండా తమవెంట తీసుకొని పోవాలని అన్నారు. ఊరికి కానీ, యాత్రలకు వేలుతున్నట్టు సోషల్ మిడియాలో పోస్ట్ చేయరాదని తెలిపారు. విలువైన వస్తువులు, వ్యక్తిగత విషయాలను ఇతరులకు చెప్పరాదు. ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టంను, సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలి. ఐపి సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా మీ ఇంటి స్థితిగతులను మొబైల్లో వీక్షించవచ్చు అని అన్నారు. ఇంటిలోపల మరియు బయట లైటు వేసి ఉంచాలన్నారు. అపార్ట్మెంట్లో సిసి కెమెరాలు లేదా వాచ్మెన్ ను తప్పక ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాలనీలోని, ఆపార్ట్మెంట్ పరిసర ప్రాంతాల్లో అనుమానస్పద కోత్త వ్యక్తులు సంచరిస్తున్నట్లుగా గమనిస్తే తక్షణమే స్థానిక పోలీస్ లేక డయల్ 100, సమాచారం అందించగలరని ప్రజలకు తెలియజేశారు.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా ధాన్యం సేకరించాలి

**- నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి**

**- మిల్లుల అలాట్మెంట్ జరగని కొనుగోలు కేంద్రాల ధాన్యాన్ని ఇంటర్మీడియట్ గోదాము లకు తరలించాలి**

**- ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలి**



సిరిసిల్ల ( ప్రశ్న న్యూస్) యాసంగి పంట కొనుగోలు లో రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన వరి ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. మన జిల్లాలో ఇప్పటి వరకు 241 కొనుగోలు కేంద్రాలకు గాను 239 కేంద్రాల ప్రారంభం చేసి 198 కొనుగోలు కేంద్రాల నుంచి 16 వేల 22 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. సివిల్ సప్లైస్ డిప్యూటీ తహాసిల్దార్ లు సిరిసిల్లలో అపెరల్ పార్క్ లో, ఇతర చోట్ల అవసరమైన ఇంటర్మీడియట్ గోదాములను గుర్తించి ధాన్యం తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్ మిల్లర్లకు సామర్థ్యం ప్రకారం ధాన్యం అలాట్మెంట్ చేయాలని అన్నారు. మిల్లు అలాట్మెంట్ కాని కోనుగోలు కేంద్రాలకు సమీపంలో గల అపెరల్ పార్క్ లో ఇంటర్మీడియట్ గోదాము నందు ధాన్యం భద్రత కోసం బుక్ చేయాలని అన్నారు. రైస్ మిల్లుల సమస్య కారణంగా ఎక్కడా ధాన్యం కొనుగోలు ఆలస్యం కావడానికి వీలు లేదని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కలెక్టర్ సూచించారు.రైస్ మిల్లులకు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్ కవర్లు, వెయింగ్ యంత్రాలు తేమ యంత్రాలు మొదలగు సామాగ్రి అందుబాటులో పెట్టుకొవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పరిశీలించి, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద 2 లారీలను అందుబాటులో పెట్టాలని, ధాన్యం రవాణా ఎటువంటి ఇబ్బందులు ఉండవద్దని కలెక్టర్ తెలియజేశారు.ఈ సమీక్షా సమావేశంలో డిఆర్డిఓ శేషాద్రి, డిఏఓ అఫ్జలి బేగం, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల శాఖ అధికారులు రజిత, వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు యోగా చెయ్ ఆరోగ్యంగా జీవించు

**15 నిమిషముల అనులోమ విలోమ ప్రాణాయామం సంపూర్ణ ఆరోగ్యానికి మూలం**

**కూర్చున్న దగ్గర బస్సుల ప్రయాణంలో చేస్తానే ఉండాలి**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అనులోమ విలోమ ప్రాణాయామం శివ సంకల్పంతో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 15 నిమిషాల చొప్పున చేయాలి. ఈ ప్రాణయామం యొక్క ప్రయోజనాలు 72 కోట్ల 72 లక్షల 14 శుద్ధి అవుతాయి హార్ట్ ప్రాబ్లమ్ ఉన్నవాళ్ళకు రామబాణం వంటిది, మేధాశక్తి పెరుగుతుంది. బీపీ కంట్రోల్ లో ఉంటుంది. కంటి చూపు మెరుగవుతుంది. కండరాల నరాల నొప్పులు తగ్గిపోతాయి. పూర్తి శరీరం ఆరోగ్యంగా మారుతుంది. సంపూర్ణ ఆరోగ్యానికి ప్రతిరోజు నిరంతరము సాధన చేయాలి అనులోమావిలోమ ప్రాణయామం 15 నిమిషాలు ఓం ప్రణామం చేయాలని భారత్ స్వాబిమాన్ ట్రస్ట్ పతాంజలి యోగ సమితి దక్షిణ జిల్లా కారుణ్యభారతి ఆశ్రమం సభ్యుడు యోగా గురు సత్తయ్య తెలిపారు. సమ్మర్ క్యాంప్ చిత్రపుత దేవాలయం



మిత్ర క్లబ్ ఫుల్ బాగ్ చమన్ ప్లేగ్రౌండ్ హాల్ లక్ష్మేశ్వర టెంపుల్ ఉదయం 6:30 కి 7:30 వరకు ధ్యానము ప్రాణనామాలు ఆహార నియమాలు ఆరోగ్య సమస్యల చిట్కాలు సూర్య నమస్కారాలు ఆసనాలు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ దక్షిణ జిల్లా అనిల్ జి అధ్యక్షుని ఆధ్వర్యంలో మన ఆరోగ్యం మన పై ఆధారపడి ఉంది యోగ చేయండి ఆరోగ్యంగా జీవించండి సమస్యలను తొలగించుకోవాలన్న సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్న సర్వరోగ నివారణ యోగ వివరాలకు ఫోన్ నెంబర్ 9490 995238 సంప్రదించగలరు.

# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

**- ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ**

**కోరుట్ల :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. కోరుట్ల పట్టణంలోని 24వ వార్డు గోవిందగిరి నగర్, పద్మపురివాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆదించే పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుజాత, లక్ష్మీ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

# కొండగట్టు జేఎన్టీయూహెచ్‌లో నాలుగవ రోజుకు చేరిన సమ్మె

**- ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోరుతూ ఆందోళన**

**జగిత్యాల :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) కొండగట్టు క్యాంపస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సేవలను క్రమబద్ధీకరించాలనే ప్రధాన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. దీక్షాశిపురంలో కూడి, నినాదాలు చేస్తూ ప్రభుత్వం తమ గోసని పట్టించుకోవాలంటూ వారు డిమాండ్ చేశారు. ఇటీవల ఓయూలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు.ఇది ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే చర్య. మేము న్యాయం కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తే ప్రభుత్వం ఈ రీతిలో అణిచివేయడమా. అంటూ వారు ప్రశ్నించారు.ఓయూ వీసీ నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రశాంతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులను అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని వారు అభిప్రాయపడ్డారు. ఇలాగే ప్రభుత్వం గానీ, ఉన్నత అధికారులు గానీ మా నిరసనను అణచివేయాలనే ప్రయత్నిస్తే, మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా పట్ల సానుకూలంగా ఉందన్న మేము నమ్ముతున్నా, కొన్ని విశ్వవిద్యాలయాల ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే నివేదికలు ఇస్తూ మా ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఆటంకం కలిగిస్తున్నారని " వారు ఆరోపించారు. 'మేము ఎలాంటి అదనపు కోరికలు కోరడం లేదని. మా సేవలను గుర్తించి, న్యాయంగా క్రమబద్ధీకరించాలని మాత్రమే ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు స్పష్టంచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, రాకేష్, వెంకటేష్, రాజేష్, దిలీప్, రాజేందర్, సమ్రన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.


# ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం

**- ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ**

**కోరుట్ల :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేద్దామని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. కోరుట్ల పట్టణంలోని 24వ వార్డు గోవిందగిరి నగర్, పద్మపురివాడ అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం పోషణ పక్వాడ్, పోషణ పక్షంలో భాగంగా తల్లులకు పౌష్టికాహారం చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను గర్భిణీ, బాలింతలు, తల్లులు వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనానికి సంపూర్ణ పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని వివరించారు. పిల్లల ఎదుగుదలకు పోషక విలువలతో కలిగిన ఆహారం తీసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ బరువు ఉన్న పిల్లలు లోపపోషణ లేకుండా శ్రద్ధ కనబర్చాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాల్లో ఆదించే పూర్వ ప్రాథమిక విద్య గురించి తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని, సంభాషణ, ఆట, కథ ద్వారా పిల్లలకు మానసిక మేధో వికాసం పెరుగుతుందని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం, ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రసన చేయడం జరిగిందని వెల్లడించారు. ఎత్తు, బరువు, జబ్బ చుట్టు కొలత తీసుకోవాలని సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ, సూపర్ వైజర్ అలవాల భారతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ సుజాత, లక్ష్మీ, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

# కొండగట్టు జేఎన్టీయూహెచ్‌లో నాలుగవ రోజుకు చేరిన సమ్మె

**- ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోరుతూ ఆందోళన**

**జగిత్యాల :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) కొండగట్టు క్యాంపస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సేవలను క్రమబద్ధీకరించాలనే ప్రధాన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. దీక్షాశిపురంలో కూడి, నినాదాలు చేస్తూ ప్రభుత్వం తమ గోసని పట్టించుకోవాలంటూ వారు డిమాండ్ చేశారు. ఇటీవల ఓయూలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు.

ఇది ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే చర్య. మేము న్యాయం కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తే ప్రభుత్వం ఈ రీతిలో అణిచివేయడమా. అంటూ వారు ప్రశ్నించారు.ఓయూ వీసీ నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రశాంతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులను అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని వారు అభిప్రాయపడ్డారు. ఇలాగే ప్రభుత్వం గానీ, ఉన్నత అధికారులు గానీ మా నిరసనను అణచివేయాలనే ప్రయత్నిస్తే, మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా పట్ల సానుకూలంగా ఉందన్న మేము నమ్ముతున్నా, కొన్ని విశ్వవిద్యాలయాల ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే నివేదికలు ఇస్తూ మా ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఆటంకం కలిగిస్తున్నారని " వారు ఆరోపించారు. 'మేము ఎలాంటి అదనపు కోరికలు కోరడం లేదని. మా సేవలను గుర్తించి, న్యాయంగా క్రమబద్ధీకరించాలని మాత్రమే ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు స్పష్టంచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, రాకేష్, వెంకటేష్, రాజేష్, దిలీప్, రాజేందర్, సమ్రన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.


# నూతన ఆర్వోఆర్ చట్టం

## భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

**కమాన్ పూర్ రామగిరి), ఏప్రిల్ -22:** నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ సింగరేణి కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు.అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు.

మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు.ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారిసురెష్ , రామగిరి తహసిల్దార్ సుమన్, సిగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు కాంగ్రెస్ నాయకులు తొట్ల తిరుపతి యాదవ్ రోడ్డు బాపన్న మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిటిసి చిందం మహేష్ పటేల్ తోట చంద్రయ్య, ఆ రెల్లి కొమురయ్య గౌడ్ ,బర్ల శ్రీనివాస్, బుద్ధార్తి బుచ్చయ్య రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా దొంగతనాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

- జిల్లా ప్రజల సహకారం అవసరం
- జిల్లా ఎస్పీ : మహేష్ బి. గితే



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేసవి సెలవుల నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున ఊర్లకు, యాత్రలకు వెళ్లే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, దొంగతనాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లాలోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు జిల్లా ప్రజలు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు.

**- వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు సూచనలు జారీ చేశారు**

ఇంట్లో ఉన్న బంగారు ఆభరణాలు,నగదు బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలి.ఇంటి బయట నిద్రించేటప్పుడు బంగారం వాడకూడదు.అప్రమత్తంగా ఉండాలి.బీరువా తాళాలు ఇంటిలో వదిలిపెట్టకుండా తమవెంట తీసుకెళ్లాలి.ప్రయాణ విషయాలను సోషల్ మీడియా వేదికలపై పోస్ట్ చేయరాదు.విలువైన వస్తువుల గురించి ఇతరులకు వివరించరాదు.ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంటి లోపల, బయట లైట్లు ఆన్‌లో ఉండేలా చూసుకోవాలి.అపార్ట్‌మెంట్లలో సీసీ కెమెరాలు లేదా వాచ్‌మెన్ ను ఏర్పాటు చేయాలి.అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలి.పెట్రోలింగ్ ను గ్రామాల్లో, పట్టణాల్లో ముమ్మరం చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే చోరీలను అరికట్టగలమని తెలిపారు. ఇండ్లకు తాళం వేసి ఊర్లకు వెళ్తే చుట్టుపక్కలవారికి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. చివరిగా, అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా కాలనీల్లో, అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లుగా గమనిస్తే డయల్ 100 ద్వారా సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థి



జగిత్యాల జిల్లా బ్యూరో (ప్రశ్న న్యూస్) ఇంటర్మీడియట్ ఫలితాల్లో బై పి సి మొదటి సంవత్సరంలో షాహిద్ 440 కి గాను 435 మార్క్స్ సాధించి రాష్ట్ర స్థాయి నాలుగవ ర్యాంక్, ఎం పి సి రెండవ సంవత్సరంలో బండి సాయిరాం 1000 కి 989 మార్క్స్ సాధించారు. ఈ సందర్భంగా సాధారణ విద్యార్థులను సైతం రాష్ట్ర స్థాయి ర్యాంకర్లు గా తీర్చిదిద్దిన గురుకులం అని తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ మహేందర్, ఆర్ ఎల్ సి డా. రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాంకులు సాధించడంలో కృషి చేసిన కళాశాల లెక్చరర్లను ప్రిన్సిపల్ మరియు సహోపాధ్యాయులు ఆర్ ఎల్ సి డా. రాజేందర్ అభినందించారు.

# 84వ హనుమాన్ చాలీసా పారాయణం -వేములవాడలో ఆధ్యాత్మిక విజయం

- హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర ఆలయంలో కొలువైన ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో



హిందూ ఉత్సవ సమితి వేములవాడ వారి ఆధ్వర్యంలో విజయవంతంగా 84వ మంగళవారం సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి హనుమాన్ చాలీసా ను పఠించారు. అనంతరం హిందూ ఉత్సవ సమితి సభ్యులు కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# భూభారతి చట్టం...! ధరణి ఇబ్బందులను పరిష్కరించే కొత్త దిశ...!!

- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- రుద్రంగి, చందుర్తి లో భూభారతి చట్టం పై అవగాహన సదస్సులు



వేములవాడ ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టం–ధరణి సమస్యలను పరిష్కరించే కొత్త దిశ అని వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ధరణి చట్టంతో రైతులు, ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కానీ కొత్త భూభారతి చట్టం– ధరణి సమస్యలను తొలగించేలా రూపొందించబడిందన్నారు. ఈ సందర్భంగా, చందుర్తి, మండల కేంద్రాల్లో జరిగిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా ఉన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చట్టం పై సాంకేతిక వివరాలు, ప్రయోజనాలు రైతులకు, ప్రజలకు వివరించారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టం అమలులో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఇతర అధికారులు కీలక పాత్ర పోషించినట్లు చెప్పారు. ధరణి చట్టం



వల్ల రైతులకు ఎదురైన సమస్యలు ఈ కొత్త చట్టం ద్వారా పరిష్కరించబడతాయని తెలిపారు.పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభించి, భూ భారతి చట్టం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నారని చెప్పారు. ఇంతలో, రైతులకు ప్రోత్సాహకంగా రుణ మాఫీ ద్వారా 20 వేల కోట్ల రూపాయలు మాఫీ చేయబడినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ధరణి చట్టం,భూభారతి చట్టం మధ్య వ్యత్యాసాలను, ఈ చట్టం వల్ల పొందే లాభాలను వివరించారు. అర్హుల భూ సమస్యల పరిష్కారం.. హక్కుల పంపిణీ భూ భారతి చట్టం ద్వారా జిల్లాలోని అర్హులైన వారికి భూబాధ్యతలు, హక్కులు పంపిణీ చేయబడతాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆరుగాలం కష్టపడ్డ రైతును అగ్రభాగానా నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథని ( ప్రశ్న న్యూస్) ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతును అగ్రభాగాన నిలుపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బిట్టుపల్లి, గద్దలపల్లి, గోపాల్ పూర్, చిన్న ఓదాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం దేశం గర్వించే రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు క్వింటాళ్ కు రూ.500బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ లాంటి తదితర పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నామని అన్నారు.



ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, నాయకులు అక్కపాక సదయ్య,



చంద్రు రాజమల్లు, దొరగొల్ల శ్రీనివాస్, నాగుల రాజయ్య, మేడ రాజయ్య, వేముల లక్ష్మయ్య, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెడ్జీ కళాశాలలో సరస్వతి కుసుమాలు

- సికింద్రాబాద్ మారెడ్పల్లి లో మెడ్జీ కళాశాలలో ఫస్టియర్ ఫలితాల్లో తెలంగాణలో ద్వితీయ స్థానంలో నిలిచింది.
- ఎంపిసి లో "466" మార్కులు సాధించిన విద్యార్థి సాయి కిర్తీ. - సెల్ ఫోన్ వద్దు, జీవితం ముద్దు: డైరెక్టర్:పివి.రావ్.
- బైపిసిలో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచిన "434"మార్కులు సాధించిన సయ్యద్ ఆరీఫ్ సిద్ధిఖీ.
- నాణ్యమైన విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు,విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీస్తామన్నారు కళాశాల డైరెక్టర్ పి.వి.రావ్.

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ ఫస్టియర్ ఫలితాలు విడుదల అయిన విషయం విదితమే!ఈనేపధ్యంలో సికింద్రాబాద్ మారెడ్ పల్లిలో ఉన్న మెడ్జీ క్లాసెస్స్ జూనియర్ కళాశాలలో ఇటు యాజమాన్యం అటు విద్యార్థుల్లో ఆనందం వెల్లివిరిసింది.ముఖ్యంగా ఈ కళాశాల ప్రత్యేకత ఏమిటంటే ఈ సంవత్సరమే తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారి పరిచయం చేస్తూ,ఈ విద్య సంవత్సరం ఛాలెంజ్ గా తీసుకుని,విద్య,విధానాల్లో మార్పులు చేర్పులు చేస్తూ నాణ్యమైన విద్య పై తల్లిదండ్రుల్లో,విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తూ "సెల్ ఫోన్ వద్దు జీవితం ముద్దు" అనే నినాదంతో ముందుకు సాగుతూ నిన్న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో ఊహించని రిజల్స్ రావడంతో ఆనందం రెట్టింపయింది.ముఖ్యంగా మెడ్జీ క్లాసెస్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్ పివి.రావ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో లెక్కకు మించిన కార్పొరేట్ కళాశాలలు ఉన్నాయి.నిత్యంప్రచార మాధ్యమాల్లో ప్రకటనలతో ఊదరగొట్టే కాలేజీలు కొక్కొల్లలుగా ఉన్న విషయం అందరికి తెలిసిందే.కానీ మా ప్రత్యేకత ఏమిటంటే విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేలా అధ్యాపకులను ఏర్పాటు చేయడమే కాకుండా, వారిలో ఉన్న సృజనాత్మకతను జోడించారు.అదిగాక రాష్ట్రంలో మొదటి సారి పరిచయం చేసుకొని నిన్న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో అద్భుతమైన ర్యాంకులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు మెడ్జీ క్లాసెస్స్ జూనియర్ కళాశాల డైరెక్టర్ పివి.రావ్.కళాశాలలో మరిన్ని ర్యాంకులు సాధించిన



విద్యార్థులు:1)ఏ.వాసవి ఎంపీసీ 465/470.2)జేబ్జ్ ప్రకాష్ ఎంపీసీ 464/470.3) కే:హర్షవర్ధన్ 463/470.4)స్నేహ సమంత 460/470.5) అదితి కూమారి460/470.6)బైపిసి స్వేత సింగ్ 434/440.7)జెశ్వంత్ లక్ష్మి చైతన్య 429/440. మట్టిలో మాణిక్యాలు, పుస్తకాల పురుగులు: సికింద్రాబాద్ మారెడ్ పల్లిలో ఉన్న మెడ్జీ క్లాసెస్స్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న దామగల్ల సాయి కిర్తీ.తండ్రి దామగల్ల సంజీవ్, తల్లి దామగల్ల రమ్య.వీరికి ముగ్గురు సంతానం ఉన్నారు.వీరిలో సాయి కీర్తి మొదటి నుంచి చదువులో నెంబర్ వన్ గా ఉండేది.క్రితం సంవత్సరం పదవ తరగతిలో జిపిఏ లో "9:3"ఫలితాలు సాధించిన విద్యార్థి సాయి కీర్తి.ఇదే దూకుడు




కళాశాలలో కూడా ఉండడంతో యాజమాన్యం మరింత దృష్టి సారించారు.ఈనేపథ్యంలో నిన్న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ లో 466/470 మార్కులు సాధించిన ఘనత ఆ విద్యార్థికే దక్కింది.తండ్రి దామగల్ల సంజీవ్ కుల వృత్తి అయిన రజిక.ఇంటి వద్దనే ఇస్త్రీ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.తల్లి దామగల్ల రమ్య ఇంటి పట్టునే ఉంటూ పిల్లలకు సమాజం,జీవితం గురించి వివరిస్తూ, పిల్లల్లో ధైర్యాన్ని నింపేది.అన్ని సౌకర్యాలు ఉన్న పిల్లల్లో ప్రతిభ కను చూపుకు దూరంగా ఉండటం శోచనీయం.పేదరికంలో ఉన్న పిల్లల్లో ప్రతిభ ప్రతిబింబించేలా తల్లిదండ్రులు తీర్చిదిద్దుతున్నారు ప్రస్తుతం సమాజంలో.ఈ కార్యక్రమంలో కళశాల అధ్యక్షులు: కళాశాల ప్రిన్సిపాల్ భార్గవి, పరిపాలన అధికారిని సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎంఈఓ హరికృష్ణ



**ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్)** మండల కేంద్రంలో వివిధ రంగాలలో ప్రతిభను కనబరిచిన ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థులను ఎల్లారెడ్డిపేట ఎంఈఓ హరికృష్ణ అభినందించారు. విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రాజన్నపేట గ్రామానికి చెందిన నమిలికొండ దేవయ్య–సంతోషి కుమార్తె ఏంజెల్ గత నెలలో నిర్వహించిన రంగోత్సవం కలరింగ్ లో జాతీయస్థాయిలో మొదటి బహుమతి సాధించింది. మండల కేంద్రానికి చెందిన కులేరి దీప్తి కుమార్–మౌనిక కుమార్తె జెస్సికా స్వీటీ స్కెచ్చింగ్ లో అంతర్జాతీయ స్థాయి బహుమతి రాగా. కిషన్ దాస్ పేట ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కులేరి కిషోర్ కుమార్–కల్పన కుమారుడు సామ్యూల్ (బబ్బి) గ్రాడ్యుయేషన్ సందర్భంగా ఎంఈఓ హరికృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ హరికృష్ణ మాట్లాడుతూ చదువులో రాణించి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువులో రాణించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర ప్రోత్సాహం ముఖ్యమైనదని ఎంఈఓ హరికృష్ణ అన్నారు. చదువులో మంచి మార్కులు సాధిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఇంకా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిషన్ దాస్ పేట పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ కులేరి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జాన్వీకపూర్‌కి స్కూటీ నేర్పించిన

# స్టార్ నటుడు..

బాలీవుడ్ స్టార్ నటి జాన్వీ కపూర్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. దివంగత అలనాటి అందాల తార శ్రీదేవి కూతురుగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ.. తక్కువ సమయంలోనే స్టార్ నటిగా పేరు సంపాదించుకుంది. ధడక్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై ఎంట్రీ ఇచ్చి.. తొలి సినిమాతోనే అగ్ర దర్శకనిర్మాతల దృష్టిని ఆకర్షించింది. సినిమాలే కాకుండా.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వ్యక్తిగత, వృత్తి పరమైన అంశాలకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు అభిమానులతో షేర్ చేసుకుంటూ ఉంటుంది. తాజాగా జాన్వీ షేర్ చేసిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ స్టార్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర తనకు స్కూటీ నేర్పిస్తున్న ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది ఈ భామ. పింక్ శారీలో ఉన్న జాన్వీకి సిద్ధార్థ్ మల్హోత్ర స్కూటీ పాఠాలు నేర్పించారు. ఈ ఫొటోలను షేర్ చేసిన జాన్వీ కపూర్.. 'నేను తనని రైడ్‌కి తీసుకెళ్తే పరమ్‌కి చాలా ఇష్టం' అని క్యాప్షన్ రాసుకొచ్చింది.



ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి' (%ఖుతీుఎ ాబఅఖుతీఱ%). దీనికి తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ జులై 25న విడుదల కానుంది. రీసెంట్‌గా ఎన్టీఆర్ సరసన 'దేవర'మూవీలో నటించి తెలుగు ప్రేక్షకులకూ పరిచయమైన ఈ భామ ప్రస్తుతం రామ్ చరణ్ సరసన 'పెద్ది' సినిమాలో నటిస్తోంది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం రామ్ చరణ్ కెరీర్‌లో 16వ చిత్రంగా రూపొందుతుంది. కన్నడ సూపర్‌స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు. మీర్జాపూర్ ఫేమ్ దివ్యేందు శర్మ, జగపతిబాబులు కూడా ఇందులో నటిస్తున్నారు. ఆస్కార్ అవార్డ్ గ్రహీత ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.

## సోనీలివ్‌లో ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్!




సోనీలివ్ ద్వారా ఒక ఇంట్రెస్టింగ్ క్రైమ్ థ్రిల్లర్ పలకరించడానికి రెడీ అవుతోంది. ఆ సిరీస్ పేరే 'బ్లాక్ వైట్ అండ్ గ్రే – లవ్ కిల్స్'. స్వరూప్ సంపత్, హేమల్ ఠక్కర్ నిర్మించిన ఈ సిరీస్ కి, పుష్కర్ సునీల్ మహాబల్క్ దర్శకత్వం వహించారు. 'అన్ని ప్రేమకథలు చరిత్ర సృష్టించవు... కొన్ని క్రైమ్ రిపోర్ట్స్ గా మారతాయి' అనే లైన్ ఈ సిరీస్ పై అందరిలో ఆసక్తిని పెంచింది. టిగ్మాన్షు ధులియా-మయూర్ మోర్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సిరీస్, మే 2వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వచ్చేసింది. పాలక్ జైస్వాల్, దేవేన్ భోజనీ, ఎడ్వర్డ్ సోన్నెన్ బ్లిక్, హకీమ్ షాజహాన్, కమలేశ్, అనంత్ జోగ్ ఇతర ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ తో ఒక్కసారిగా అందరిలో అంచనాలు మొదలయ్యాయి. ఆర్థికంగా వెనుకబడిన ఫ్యామిలీ నుంచి వచ్చిన ఓ యువకుడికి ఒక యువతితో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ఒకరాత్రివేళ ఇద్దరూ కలిసి కార్లో ప్రయాణం చేస్తూ ఉండగా ఆమె హఠాత్తుగా చనిపోతుంది. ఆమె ఒక పేరున్న రాజకీయ నాయకుడిగా కూతురు కావడంతో, పోలీసులు రంగంలోకి దిగుతారు. ఆమె ఎందుకు చనిపోతుంది? అందువలన ఆ యువకుడికి ఎదురయ్యే పరిస్థితులు ఏమిటి? అనేది కథ.



## కొడుకు నామకరణానికి సీఎంను

# ఆహ్వానించిన హీరోయిన్ ప్రణీత

సినీ నటి ప్రణీత తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ఇటీవలే ఆమె పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. కొడుకు నామకరణానికి ప్రణీత కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను తన కుమారుడి నామకరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రణీత ఆహ్వానించారు. సిద్ధరామయ్యను కలిసిన ఫొటోను ప్రణీత తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకున్నారు. సీఎం సిద్ధరామయ్యతో తాను భేటీ అయిన చిత్రాన్ని షేర్ చేస్తూ, "మా అబ్బాయి నామకరణ కార్యక్రమానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గారిని కలవడం, ఆహ్వానించడం సంతోషంగా ఉంది" అని ప్రణీత తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'ఏం పిల్లో ఏం పిల్లడో' చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన ప్రణీత... ఆ తర్వాత పలు తెలుగు, కన్నడ, తమిళ చిత్రాల్లో నటించారు. పవన్ కళ్యాణ్ సూపర్ హిట్ మూవీ 'అత్తారింటికి దారేది' సినిమాతో ఆమె తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యారు. కొంతకాలం క్రితం వివాహం చేసుకున్న ప్రణీత, ప్రస్తుతం సినిమాలకు విరామం ఇచ్చి కుటుంబ బాధ్యతల్లో నిమగ్నమయ్యారు. ఆమెకు ఇప్పటికే ఒక కుమార్తె ఉండగా, ఇటీవల మగబిడ్డకు జన్మనిచ్చారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ప్రణీత, తరచూ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను, కుటుంబ ఫొటోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. తాజాగా ముఖ్యమంత్రితో భేటీ అయిన విషయాన్ని పంచుకోవడంతో, ఈ వార్త సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## హీరో రామ్ పోతినేనితో డేటింగ్ అంటూ వార్తలు..

### - క్లారిటీ ఇచ్చిన హీరోయిన్ భాగ్యశ్రీ



టాలీవుడ్ యంగ్ హీరో రామ్ పోతినేని, నటి భాగ్యశ్రీ బోర్సే మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తోందని, వారికి రహస్యంగా నిశ్చితార్థం కూడా జరిగిపోయిందని గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ఊహాగానాలపై నటి భాగ్యశ్రీ బోర్సే తాజాగా స్పష్టతనిచ్చారు. వీరిద్దరూ ప్రస్తుతం కలిసి ఓ సినిమాలో నటిస్తున్న నేపథ్యంలో ఈ వార్తలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. (సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే భాగ్యశ్రీ, ఇటీవల ఇన్ స్టాగ్రామ్ వేదికగా అభిమానులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్, "మీ చేతికి ఉన్న ఉంగరం ఎవరు తొడిగారు?" అని ఆమెను ప్రశ్నించారు. దీనికి బదులిస్తూ, "ఆ ఉంగరం నాకు ఎవరూ తొడగలేదు, నేనే కొనుక్కున్నాను" అని భాగ్యశ్రీ బదులిచ్చారు. దీంతో ఆమె ఎంగేజ్‌మెంట్ వార్తల్లో ఎటువంటి నిజం లేదని పరోక్షంగా వెల్లడించారు. భాగ్యశ్రీ ఇచ్చిన ఈ సమాధానంతో, వారిద్దరి రిలేషన్ షిప్ పై వస్తున్న వదంతుల్లో వాస్తవం లేదని స్పష్టమైంది. అయితే, గతంలో వీరిద్దరూ ఒకే చోట ఉన్నట్లుగా కొన్ని ఫోటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ప్రస్తుతం ఇద్దరూ కలిసి 22' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న సినిమాలో నటిస్తున్నందున, షూటింగ్ నిమిత్తం కలిసే ఉండి ఉండవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమాను ఈ ఏడాదే విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న రామ్, ఈ చిత్రంతో ఎలాగైనా హిట్ సాధించాలని పట్టుదలగా ఉన్నారు.

## నేను అంతదూరం

### ఆలోచించను సార్: ప్రియదర్శి



నటుడిగా ప్రియదర్శి కెరియర్ ను పరిశీలిస్తే, ఆయన అంచలంచెలుగా ఎదగడం స్పష్టంగా కనిపిస్తుంది. కెరియర్ ఆరంభంలో హీరో మిత్రబృందంలో ఒకరుగా కనిపిస్తూ వచ్చిన ఆయన, ప్రస్తుతం హీరోగా వరుస సినిమాలు చేస్తూ వెళుతున్నాడు. రీసెంటుగా 'కోర్ట్' సినిమాతో హిట్ కొట్టిన ఆయన, 'సారంగపాణి జాతకం' సినిమాతో, ఈ నెల 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఈ సినిమా ప్రమోషన్స్ తో బిజీగా ఉన్నాడు. " ఏదైనా ఒక కథ పట్టుకుని దర్శకుడు నా దగ్గరికి వస్తే, ఆ సినిమాను ఒప్పుకోవాలా వద్దా? అనే విషయాన్ని గురించి మరీ లోతుగా ఆలోచన చేయను. లెక్కలు వేసుకుని నిర్ణయాలు తీసుకోను. నేను ఒక ప్రేక్షకుడిగానే ఆ కథను వింటాను. ఆ కథ బాగుందని నాకు అనిపిస్తే, అప్పుడు నిజాయితీతో నా నిర్ణయం చెబుతాను" అని అన్నాడు. " ఈ కథను నేను కాకుండా వేరే హీరో చేస్తే నేను థియేటర్ కి వెళ్లి చూస్తానా? అని ఒక ప్రశ్న వేసుకుంటాను. తప్పకుండా వెళ్లి చూడవలసిన కథనే కదా అనిపిస్తే, అప్పుడు వెంటనే ఒప్పుకుంటాను. కథపై నాకున్న నమ్మకాన్ని నేను పరీక్షించుకుంటాను అంతే. అలా నమ్మిన కథనే 'కోర్ట్'. అంతే నమ్మకంతో 'సారంగపాణి జాతకం' చేశాను.

## అమెజాన్ ప్రైమ్‌లో

# ఇనయా సుల్తానా క్రైమ్ థ్రిల్లర్!

ఇనయా సుల్తానా .. యూత్ లో ఈ పేరుకు మంచి క్రేజ్ ఉంది. బిగ్ బాస్ సీజన్ 6 తో ఈ బ్యూటీ యూత్ కి బాగా కనెక్ట్ అయింది. అప్పటి నుంచి కూడా సినిమాలలో చిన్నచిన్న పాత్రలను వేస్తూ వెళుతోంది. అలా ఆమె చేసిన సినిమానే 'నటరత్నాలు'. క్రితం ఏడాది మే నెలలో థియేటర్లకు ఈ సినిమా వచ్చింది. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ జోనర్లో నిర్మితమైన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ తెరపైకి వచ్చేసింది. శివనాగు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో, ఇనయా సుల్తానాతో పాటు సుదర్శన్ .. తాగుబోతు రమేష్ .. రంగస్థలం మహేశ్ ముఖ్యమైన పాత్రలను పోషించారు. మర్డర్ మిస్టరీకి కామెడీ టచ్ ఇస్తూ నడిచే కథ ఇది. అలాంటి ఈ సినిమా నిన్నటి నుంచి అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది. 99 రూపాయల రెంటల్ విధానంలో అందుబాటులోకి వచ్చింది. బంగార్రాజుకి సినిమా హీరో కావాలని ఉంటుంది. ఆ దిశగా అతను అడుగు వేయడానికి స్నేహితుల సపోర్టు ఉంటుంది. సువర్ణ కూడా సినిమాలలో హీరోయిన్ కావాలని వస్తుంది. అలా మొదలైన వారి పరిచయం ప్రేమగా మారుతుంది. జీవితాన్ని గురించి కలలు కంటున్న ఈ బృందం, ఒక మర్డర్ కేసులో చిక్కుకుంటుంది. అందుకు కారకులు ఎవరు? అందులో నుంచి వాళ్లు ఎలా బయటపడ్డారు? అనేది కథ.



# బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ మ్యాకల నర్సింగ్ రావుకు అండగా ఉంటాను

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) ఇటీవల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినందుకు మెదక్ జిల్లా నార్సింగి మండలానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ మ్యాకల నర్సింగ్ రావును మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణారహితంగా కొట్టిన సందర్భంగా మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ లోని కేటీఆర్ నివాసం నందిని నగర్ లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులతో కలిశారు. మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్ బిఆర్ఎస్ కార్యకర్తల పైన చేస్తున్న అరాచకాలను వివరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎవరికి అదిరేది, బెదిరేది లేదని, ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ వెన్నంటూ ఉంటామని భరోసా ఇచ్చారు. మెదక్ జిల్లా, రామాయంపేట పోలీసులుచట్ట విరుద్ధంగా అరెస్ట్ చేసి, ఎమ్మెల్యే కు వీడియో కాల్ చేసి మరీ చిత్రహింసలు పెట్టిన పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, సోషల్ మీడియా వారియర్స్ పై అక్రమ కేసులు పెడుతూ అన్యాయంగా ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వ అధికారులు ఎంతటి వారైనా సరే వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. అనంతరం పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ . బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని. మిమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి లెక్క తేలుద్దామని నాయకులకు ధైర్యం చెప్పారు. పోలీసులు సైతం ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలని హితవు పలికారు. రాబోయేది బిఆర్ఎస్ కెసిఆర్ ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆదరభిమానాలు కోల్పోయిందని అన్నారు. వారితో నర్సింగ్ మండలం తాజా మాజీ కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుజాత శంకర్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు



పట్లోరి. రాజు, శేరిపల్లి మాజీ ఎంపీటీసీ స్వామి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, నాయకులు లింగ రెడ్డి, ప్రభు రెడ్డి, ఉమామహేశ్వర్ సుభాష్, అహ్మద్, యాదగిరి ఎల్లం, కాసపురం కిరణ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల లో ఆరోగ్య అవగాహన సదస్సు ప్రారంభం

### ప్రిన్సిపాల్ డాక్టర్ రవీంద్ర కుమార్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మెదక్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య అవగాహన సదస్సు ప్రారంభించిన మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్ కార్యక్రమానికి ముక్య అతిది గా ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీతాదేవి , డాక్టర్ శివదయాళ్ హాజరు అయ్యారు .ఈ కార్యక్రమాన్నీ ఫిజియాలజీ డిపార్ట్మెంట్, డాక్టర్ శాంత కుమారి , మరియు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సుమంత్ నిర్వహించారుమనం ఉదయం లేచినప్పటి నుండి రాత్రి నిద్రపోయే వరకు ఎటువంటి ఆరోగ్యకర పదార్ధాలు తినాలి,మన జీవన విదానంలో మానసిక ఒత్తిడి కల్గినపుడు దాని నుండి ఎలా బయట పడాలి ఉదయం లేవగానే బ్రష్ చేసే విధానం.మరియు నడక ,యోగ ,ప్రాణాయామం ,ప్రార్ధన సూర్యనమస్కారాలు వంటి ఎన్నో విషయాల ను ఎంబిబిఎస్ విద్యార్ధులు, బిఎస్సి నర్సింగ్ విద్యార్థులు, డిఎంఎల్టి .మరియు డి ఎ ఎన్ ఎస్ . విద్యార్థులు వివరణ ఇచ్చారుఏదైన సందర్భం లో మన పక్కవారికి గుండె పోటు వస్తే వారిని ఎలా రక్షించాలి అని సిపిర్ విదానం గురించి తెలియజేసారు. మన కండర లు ఆలసిపోయినపుడు వాటికి ఎట్వంటీ వ్యయమం అవసరం అని తేలిపారు.ఈ కార్యక్రమం లో మన దైనందిన జీవితం లో ఉపయోగపడే అనేక విషయాల గురించి వివరణ ఇచ్చాడు. ఈ కార్యక్రమన్ని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జయ గారు పరిశీలించారి లు మరియు బోదన సిబ్బంది, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్ .తధితరులు లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాలలో కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల ప్రభంజనం.



మంథని ( ప్రశ్న న్యూస్) మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మూడు సంవత్సరాల నుండి ప్రభంజనం సృష్టిస్తున్నారు. ప్రధమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను బి అక్షిత్ సాయి 467, టి సిద్ధార్థ్ 467, కే హన్సిక 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకుతో..... తోపాటు డి మణికంఠ 466, కే ప్రీతిక 466, వీ లక్ష్మీ నిహాల్ 466, డి వినూత్న 466 మరియు ప్రధమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను ఎం శ్రీ సంహిత 436, మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించగా మరియు అలీనా ఇఖ్రా 434 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో సాదియా కౌనాన్ 991 మరియు డి వజ్ర 989, సిహెచ్ జస్వంత్ 988, జి సాత్విక్ 986, ఎన్ నిత్యశ్రీ 985 మరిన్ని అత్యుత్తమ మార్కులు సాధించారు ఇట్టి కార్యాక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ కుంట రమేష్ రెడ్డి, ఏజీఎం తిరుపతి, వైస్ ప్రిన్సిపాల్ రవి, ఏవో ఏ.జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఇట్టి అత్యుత్తమా ఫలితాలు సాధించినా విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందన్ని నారాయణ విద్య సంస్థల జిఎం కాట్రగడ్డ శ్రీనివాస్ రావు, కోర్ డీన్ ఎన్ నటరాజన్ గార్లు అభినందించారు.

## మాల నాయకులకు అవమానం జరిగితే సహించేది లేదు.

## మాల నాయకులు ఆత్మగౌరవంతో ఉండాలి.

**-ఎంపీని అవమానించిన పట్టించుకోరా..**

**మాల నాయకులు బానిసత్వంలో ఉండడం సిగ్గుచేటు .**




మంథని ( ప్రశ్న న్యూస్) మాల నాయకులు ఆత్మగౌరవంతో ఉండాలని మాల మహానాడు రాష్ట్ర యువజన అధ్యక్షుడు కొండ రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్ద పల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తున్న తరుణంలో ఆయనకు ప్రోటోకాల్ పాటించకుండా అవమానపరిచే విధంగా చేస్తున్నారని. ఎంపీ గడ్డం వంశీ కి సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే వాటిని చింపేస్తున్నారని కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాల నాయకులు మాకేం తెలియదు అనే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. మంథని ప్రాంతాన్ని పరిపాలిస్తున్న నాయకులు, గతంలో పరిపాలించిన నాయకులకు మాల నాయకులు కేవలం ఓటర్ల వలె కనిపిస్తున్నారు కానీ వారి అభివృద్ధి మాత్రం ఎవరికి పట్టడం లేదని తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు .మాల నాయకులు ఆత్మ విమర్శన చేసుకోవాలని, ఎవరికి బానిసలుగా ఉండకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా నాయకులు ఎరుకల రవి, బండారి సమ్మయ్య , కారెంగుల సుధాకర్, బడికెల శ్రీనివాస్, ఎరుకల సుధాకర్, బడికెల సతీష్ ఎడ్ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ లో సత్తా చాటిన గాజుల చైతన్యశ్రీ



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాలలో సీతాఫల్మండి కి చెందిన అమ్మాయి సత్తా చాటింది. మున్నూరు చందు, సంగీత దంపతుల కూతురు చైతన్య శ్రీ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎం.పీ.సీ లో 470 మార్కులకు 441 మార్కులు సాధించి " ఏ " గ్రేడ్ లో ఉత్తీర్ణత సాధించిందకు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తమ్ముడు ఉదయ్ తేజ అక్క కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కుల వృత్తులకు బాసటగా ఆర్థిక కార్పొరేషన్లు కావాలి

**- బీసీ సాధికారత సంఘం జిల్లాధ్యక్షులు : పొలాస నరేందర్**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ, ఈబీసీల కులవృత్తులు నశించే పరిస్థితిలో ఉన్నాయని, వాటికి పూర్వ వైభవం తీసుకురావాలంటే ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని బీసీ సాధికారిత సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువవికాసం పథకం కింద రూ.4 లక్షల సబ్సిడీ రుణం తక్కువైందని, కులవృత్తుల అభివృద్ధికి కనీసం రూ.10 లక్షల రుణం ఇవ్వాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం కోసం ఢిల్లీలో దీక్ష చేస్తున్న సిద్దేశ్వర్ ఆరోగ్య పరిస్థితి దృష్టిలో పెట్టుకొని, కేంద్ర మంత్రులు హామీ ఇచ్చి దీక్షను విరమింపజేయాలని పొలాస నరేందర్ కోరారు.

## వేములవాడలో ప్రమాద ప్రదేశాలపై అధికారుల ప్రత్యేక దృష్టి- రహదారి భద్రతపై చర్యలు



వేములవాడ,(ప్రశ్న న్యూస్)వేములవాడ పట్టణ, పరిసర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా, వేములవాడ పట్టణ పోలీసు అధికారులు,రోడ్లు,భవనాల శాఖ (ఆర్ అండ్ బి) అధికారులు సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వేములవాడ నంది కమాన్ చౌరస్తా నుండి ఆరెపల్లి (కోదురుపాక బ్రిడ్జి) వరకు ప్రధాన రహదారిలో ప్రమాదకరమైన మూల మలుపులను గుర్తించారు.ఈ ప్రాంతాల్లో ప్రమాద సూచికలైన ఇండికేషన్ లైట్లు, హెచ్చరిక బోర్డులు తదితరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఎస్ఐ రమేశ్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు,ఆర్ అండ్ బి ఈ.ఈ. వెంకటరమణయ్య, డీ.ఈ సత్తయ్య పాల్గొన్నారు.ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదాలను ముందస్తుగా గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రహదారి భద్రతను మెరుగుపరిచే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా అధికారులు తెలిపారు.

## మర్రిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలంలోని మర్రిపల్లి ప్రాథమిక పాఠశాలలో అయిదవ తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల



కమిటీ చైర్మన్ మారం హరీష్, ప్రధానోపాధ్యాయులు సుభాష్ రెడ్డి, వందన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ మండల విద్యాధికారి కిషన్, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీకాంత్ రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న వనరులు,విద్యా ప్రమాణాల గురించి విద్యార్థులకు స్పష్టతనిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి వినోద్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, వసంత,రజని,భవాని,సీఆర్పీ సంతోషి,విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో వారు ఉన్నతస్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

## చీకోటి తనయ ముందస్తు వివాహా వేడుకలో చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణానికి చెందిన చీకోటి రమేష్ తనయ వివాహ వేడుక బుధవారం జరగనున్న నేపథ్యంలో, మంగళవారం ఆయన నివాసంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి హాజరై, పెళ్లికూతురిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్, నాయకులు రామతీర్థపు రాజు, మాడిశెట్టి కృపాల్, చేపూరి రవి,ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ స్వరూప విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆయుర్వేద మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ స్వరూప మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయుర్వేదం ద్వారా ఆరోగ్య సమస్యలకు సమర్థవంతమైన చికిత్స లభిస్తుందని డాక్టర్ స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం ,ఉపాధ్యాయులు మల్లేశం,రాజు,కోటేశ్వర్, సలాం, బాలచందర్, హామీ, జ్యోతి, శిరోమణి ,శ్రీలత, వైద్య సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థినులు పెద్దఎత్తున పాల్గొని శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## రంగోత్సవంలో రన్నించిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**జాతీయ స్థాయి మొదటి బహుమతి పొందిన ఏంజిల్**




ఎల్లారెడ్డిపేట( ప్రశ్న న్యూస్) మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థి గత నెలలో జరిగిన రంగోత్సవంలో జాతీయస్థాయి పోటీలలో పాల్గొన్న రాజన్నపేట గ్రామానికి చెందిన నమిలికొండ డానియల్ సంతోషి కూతురు ఏంజిల్ ఎనిమిదవ తరగతి చదువుతుంది జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి గెలుపొందింది. మొదటి బహుమతి పొందిన విద్యార్థి ఏంజెల్ ను పాఠశాల కరస్పాండెంట్ ఎండి లతీఫ్ గోల్డ్ మెడల్ అందజేసి అభినందించారు. ఏంజెల్ తో పాటు కులేరి జెస్సికా స్వీటీ, కొత్త రక్షన్, అలెక్స. కౌశిక్. శ్రీవల్లి. సానియా. రిత్విక్. అద్వైత. ఆరాధ్య. మొత్తం 28 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మోడల్, బ్రాంజ్ మెడల్, షీల్డ్, మేమెంటో, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శరత్ కుమార్, సంతోష్ కుమార్ డైరెక్టర్లు నయీమా, అష్రఫ్, హమీద, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలలకు అందాల్సిన బాలామృతం బర్రెలపాలు

- అంగన్వాడీ కేంద్రాలలో అక్రమాలు
- లబ్దిదారులకు అందని పౌష్టికాహారం
- అధికారుల పర్యవేక్షణా లోపమే కారణం
- అంగన్వాడీ గుడ్లు అంగట్లో అమ్మకాలు
- లబ్దిదారుల పొట్టకొట్టి దొడ్డి దారిలో పాలు, పప్పు, నూనే వంటి నిత్యావసరాల అమ్మకాలు
- అంగనవాడీ కేంద్రాలపై పర్యవేక్షనేది




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వాలు మారినను రాష్ట్రంలో నిర్విరామంగా అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిస్తు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి.ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆదరణకు నోచుకోని కేంద్రాలు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తరువాత అంగన్వాడీ కేంద్రాలకు భవనాలు సమకూర్చి,అంగన్వాడీ టీచర్లకు మూడు పర్యాయాలు వేతనాలు పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అయితే రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలలో సిబ్బంది సమయానికి రాకుండా అరకొర సేవలు అందిస్తుండటంతో లబ్దిదారులైన గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గర్భిణీలు, చిన్నపిల్లలకు రోజు వారీగా వంట చేసి పౌష్టికాహారం అందివ్వాలి. కాని ప్రభుత్వం నుండి వస్తున్న గుడ్లు, మంచినూనె, పాలు, పప్పు, కూరగాయలు, వంటి నిత్యావసర సరకులను సిబ్బంది యద్ధేశ్చగా విక్రయిస్తు అక్రమాలకు పాల్పడుచున్నట్లు సమాచారం. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో 7 నెలల వయస్సు నుండి 3 సంవత్సరాల పిల్లలకు సూక్ష్మ పోషకాలతో ఫోర్టిఫైడ్ చేయబడిన రోస్ట్ గోధుమలు, వేయించిన శనగపప్పు, పాలపొడి, చెక్కర, ఆయిల్, మెత్తగా పొడి చేసిన బాలామృతం పంపిణీ చేస్తున్నారు. ఒక్కొక్క లబ్ధిదారునకు, రోజుకి 100 గ్రాముల చొప్పున 25 రోజులకు ప్రతినెల మొదటి రోజున రెండున్నర కిలోల ప్యాక్ పంపిణీ, వారానికి 4 చొప్పున నెలకి 16 గ్రుడ్లు, 3 సంవత్సరముల నుంచి 6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు (75 గ్రా బియ్యం, 15గ్రా పప్పు, 5గ్రా ఆయిల్, 25గ్రా కూరగాయలతో) వేడి భోజనం అందించాల్సిఉంది. అదే విధంగా 20 గ్రాముల స్నాక్స్ ప్రతి రోజు వారానికి 4 గ్రుడ్లు చొప్పున నెలకి 16 గ్రుడ్లు ఇవ్వాలి. గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ భోజనంలో భాగంగా150 గ్రాముల అన్నం, 30 గ్రాముల పప్పు, 16 గ్రాముల ఆయిల్, 50 గ్రాముల ఆకుకూరలతో పాటు 200మి,లీ పాలు, ఒక గ్రుడ్డు ప్రతిరోజు పంపిణీ చేయాల్సి ఉండగా సిబ్బంది నిర్లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాలకు తమ ఇష్టానుసారం వస్తుండటంతో లబ్దిదారులకు అందించాల్సిన పౌష్టికాహారం పంపిణీ చేయడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## అంగట్లో అంగన్వాడీ గుడ్లు

చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందించాల్సిన పౌష్టికాహారం సరుకులు అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది చేతివాటంతో అంగట్లో అమ్ముడు పోతున్నాయి. కోడి గుడ్లు, పాలు, పప్పు, నూనెను అంగట్లో అమ్ముకుంటు అక్రమాలకు పాల్పడుచున్నారు. ప్రభుత్వం ఇచ్చే అంగన్వాడీ గుడ్లకు మార్క్ వేసి వాటిని కేంద్రాలకు సరఫరా చేస్తోంది. అయితే కొందరు గుడ్డుపై ఉన్న మార్కును తుడిపేసి బాహటంగా షాపు యజమానులకు నేరుగా అమ్ముకుంటున్నారు. చిన్నారులు, గర్భిణులకు గుడ్లు పౌష్టికాహారం. అలాంటి పోషక విలువలు అందించే గుడ్లు అంగన్వాడి సెంటర్ల ద్వారా బహిరంగ మార్కెట్లోలోకి చేరడం అంగన్వాఢి కేంద్రాల సిబ్బంది అక్రమాలకు పరాకాష్ట. ప్రభుత్వం నుంచి అంగన్వాడీ పిల్లలకు, గర్భిణీలకు చేరవలసిన గుడ్లు, ఇతర పౌష్టికాహారం పక్కదారి పడుతున్నాయని, దీనిని అధికారులు గుర్తించాలని పలువురు కోరుచున్నారు.

## బాలలకు అందాల్సిన బాలామృతం బర్రెలకు

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎదుగుతున్న బాల బాలికలపై దృష్టి సారించి అంగన్వాడీ కేంద్రాల ద్వార ఏడు నెలల నుంచి 36 నెలల పిల్లలకు సమగ్ర పౌష్టికాహారం అందే విధంగా బాలామృతం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. అయితే ఈ పౌష్టికాహారం పిల్లలకు అందకుండా బర్రెలకు (గేదెలకు) అందుతుంది. బాలామృతంలో ప్రధానంగా గోధుమలు, శనగ పప్పు, పాలపొడి, నూనె, పంచదార వంటి పోషక విలువలున్న వస్తువులు ఉంటాయి. ఇది పిల్లకు ఎంతో బలవర్ధకమైనది. దీని నుండి పిల్లలకు రోజు 50% ఇనుము, కాల్షియం వంటి పోషకాలు, విటమిన్లు అందుతాయి. ఇలాంటి బలవర్ధకమైన పౌష్టికాహారం పిల్లలకు కాకుండా బర్రెలకు అందుతుండడం దురదృష్టకరం. బర్రెలకు బాలామృతం ఇవ్వడంతో సమృద్ధిగా పాలు ఇస్తాయని కొందరు రైతులు చెప్పడం గమనార్హం. అత్యంత పోషక విలువలున్న బాలామృతం గేదలపాలు కావడంలో అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది హస్తం ఉన్నట్లు సమాచారం. కొన్ని అంగన్వాడీ కేంద్రాలలో 2.5 కి. 8 బాలామృతం ప్యాకేట్లు 3-4 వందలకు దొంగచాటుగా విక్రయిస్తున్నారని పలువురు రైతులు తెలిపారు. గొప్ప ఆశయంతో ప్రభుత్వ చేపట్టిన పౌష్టికాహార పథకం తప్పుదారి పట్టడం సంబందిత అధికారుల నిర్లక్ష్యమే కారణం. క్షేత్రస్థాయిలో సరైన పర్యవేక్షణ లోపంతో సిబ్బంది అక్రమాలకు పాల్పడుచున్నారని సమాచారం.

ప్రతి నెల స్టాక్ రిజిస్టర్లతో లబ్దిదారుల వివరాలను పటిష్టంగా సమీక్షిస్తే అసలు విషయాలు బయటపడే అవకాశం ఉంది. ఇలా పిల్లలు, గర్భిణీలకు, అందాల్సిన పౌష్టికాహారాన్ని దారిమళ్లించి అక్రమాలకు పాల్పడుచు ప్రభుత్వ ఆశయాన్ని నీరుగార్చుచున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని ప్రజలు కోరుచున్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా : డిప్యూటీ సీఎం



**అమరావతి (ప్రశ్న న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ లో 1.20 కోట్ల ఉపాధి హామీ కూలీలందరికీ ప్రమాద బీమా కల్పించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల మొగల్తూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొందరు ఉపాధి కూలీలు ప్రాణాలు కోల్పోయారు. అయితే, బీమా లేకపోవడం వల్ల ఆ కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం అందలేదు. దాంతో ఇకపై ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఉపాధి కూలీలందరిని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, రాష్ట్రీయ స్వస్థ బీమా యోజనల పరిధిలోకి తీసుకురావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయించింది. ఈ బీమాల ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించనుంది. ఇందులో భాగంగా ఒక్కొక్క ఉపాధి కూలీ పేరు మీద ఇన్సూరెన్స్ నమోదు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. మే 1 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించి, బ్యాంకుల్లో వారి వివరాలను నమోదు చేసే ప్రక్రియ ప్రారంభం కానుంది. కమిషనర్ ఈ విషయంపై ఇప్పటికే అన్ని జిల్లాల డ్వామా పీడీలతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఒక్క వ్యక్తికి రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా లభిస్తుంది. అలాగే రాష్ట్రీయ స్వస్థ బీమా యోజన కింద రూ.450 ప్రీమియంతో పలు రకాల ఆరోగ్య సంబంధిత ప్రమాదాలకు బీమా అందుతుంది. ఈ రెండు పథకాల కింద ప్రతి ఒక్క ఉపాధి కూలీకి రక్షణ కల్పించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రక్రియను జూన్ లోపు పూర్తిచేసి, రాష్ట్రంలోని ప్రతి ఉపాధి కుటుంబానికి భద్రత కల్పించే దిశగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ పనిచేస్తోంది.

# హిందుత్వ పేరుతో ఓట్లు అడగడం రాజ్యాంగ విరుద్ధం

## - పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలపై తాము ఎన్నికల సంఘాన్ని ఆశ్రయిస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీజేపీకి ఓటు వేయాలని హిందువులకు పిలుపు ఇచ్చిన వ్యాఖ్యలు పూర్తిగా మత ఆధారంగా ఉన్నాయని, ఇవి ఎన్నికల నిబంధనలకు పూర్తిగా వ్యతిరేకమని విమర్శించారు. “ఓటు వేయకపోతే హిందువు కాదు?” అనే రీతిలో బండి సంజయ్ మాట్లాడటంతో, ప్రజల్లో మతపరమైన ఉత్సాహం రెచ్చగొట్టే ప్రయత్నం జరిగింది. మతాన్ని రాజకీయాలకు ఆయుధంగా వాడటం రాజ్యాంగంపై విశ్వాసం లేకపోవడమే. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని మంత్రి పొన్నం అన్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 112 ఓట్లు మాత్రమే ఉన్నాయి. అందులో ఎంఐఎంకి 50, కాంగ్రెస్‌కు 14, %దీ=ూ, దీజ్రీ%కి తలా 24 ఓట్లు ఉన్నాయన్నారు. ఈ లెక్కల ప్రకారం ఎంఐఎంకు స్పష్టమైన మెజారిటీ ఉన్నా, %దీజ్రీ% హిందుత్వ పేరిట ఓట్లు అడగడం దారుణమని పేర్కొన్నారు. %దీ=ూ% ఎన్నికలను బహిష్కరించగా, కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజాస్వామ్యంలో విశ్వాసంతో ఎన్నికల్లో పాల్గొంటుందని తెలిపారు. బీజేపీ నియంతృత్వ విధానాలను నమ్ముతుందనీ, కాంగ్రెస్ మాత్రం రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు దేశ వ్యాప్తంగా “జై బాపూ - జై భీమ్ - జై సంవిధాన్” ఉద్యమాన్ని చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. బీజేపీ ఎంపీ నిశీకాంత్ దూబే చేసిన రాజ్యాంగం, సుప్రీంకోర్టు మీద వ్యాఖ్యలను ఖండించడంలో నిజాయితీ ఉంటే ఆయనను బీజేపీ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ ప్రకారం మతపరమైన వ్యాఖ్యలు చేసిన, బండి సంజయ్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. కార్పొరేటర్ల ఇళ్ళ ముందు కట్టిన బ్యానర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

# స్థలం కబ్జా చేసి నిర్మాణం చేశారని విశ్రాంత ఉద్యోగి ఆవేదన






**కోరుట్ల(ప్రశ్న న్యూస్)** అతనొక సామాన్యమైన వ్యక్తి కష్టపడి పైసా పైసా పోగు చేసుకుని స్థలాన్ని కొనుగోలు చేసుకున్నాడు అతని పేరు మీద రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయి.ఇంటి నిర్మాణముకు సంబంధించిన అనుమతులు ఉన్నాయి. వివారాల్లోకి వెళితే యేలేటి నర్సయ్య అనే విశ్రాంత ఉద్యోగిపట్టణంలో ని 105,106 సర్వే నెంబర్ లో 300చదరపు గజాలా స్థలాన్ని పట్టాదారుతో దస్తవేజ్ నెంబర్ 366 /2018 ..100గజాలు, దస్తవేజ్ నెంబర్ 6095/2019 లో 200 గజాలు రిజిస్ట్రేషన్ చేయించుకుని ఇంటి నిర్మాణానికి అనుమతులుపొంది ఎల్ అర్ ఎస్ నిబంధనల ప్రకారం పురపాలక సంఘానికి స్థలాన్ని కూడా ఇచ్చానని, ఆ రెసిప్ట్ కూడా ఉందని కబ్జా మోకా పై ఉన్నా గాని స్థలం ఖాళీగా ఉందని కొందరు పెన్షనర్ సంగం పేరిట ఎలాంటి డాక్యూమెంట్ లేకుండా రేకుల షెడ్ నిర్మించి నా స్థలాన్ని కబ్జా చేశారని, ఇట్టి స్థలంలో నిర్మాణాన్ని తొలగించాలని కోర్టులో కేసు దాఖలు చేశారు.ఆ కేసు విషయంలో హైకోర్టు కూడా నిర్మాణాన్ని తొలగించాలని అర్డరూ కూడా ఇచ్చిందని నర్సయ్య తెలిపారు.ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలనే హైకోర్టు ఆర్డరు ను మున్సిపల్ వాపోయారు. విషయం మున్సిపల్ కమీషనర్ ను ఆర్డీఓ ను కమిషనర్ కు ఆర్డీఓ కు సమర్పించిన ఎలాంటి స్పందన లేదని నర్సయ్య పలుసార్లు కలిసి విన్నవించుకున్న తమకు న్యాయం జరగటం లేదని నర్సయ్య అసహనం వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనా అమాయకుల ఖాళీ స్థలం కనపడితే కబ్జా లు జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం ప్రశ్నఅర్థకమే

# రెస్క్యూ.. రెండు నెలలు

## - అసలు చోటికి చేరుకునేదెన్నడు?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. ఇప్పటికి రెండు నెలలు చేరుకుంది. అరవై రోజులు గడుస్తున్నప్పటికీ ఇప్పటి వరకూ ఆరుగురి కార్మికుల మృతదేహాల ఆచూకీ మాత్రం లభించడం లేదు. ప్రమాదకరమైన ప్రాంతంలో సహాయక చర్యలు ప్రారంభించలేదు. కేవలం టన్నెల్ లో పేరుకుపోయిన బురద, బండరాళ్లు, టీబీఎం మిషన్ శకలాలను మాత్రమే తొలగిస్తున్నారు. లోకో ట్రెయిన్ ద్వారా టీబీఎం మిషన్ శకలాలను, బురద, బండరాళ్లను కన్వేయర్ బెల్ట్ ద్వారా బయటకు తీసుకువస్తున్నారు.

### - ఇంకా అసలు చోటికి..

టీబీఎం యంత్రాన్ని కట్ చేసి బయటకు తరలించాలంటే కష్టంగా మారింది. దాదాపు పన్నెండు బృందాలకు చెందిన 650 మంది సభ్యులు మూడు షిఫ్ట్ లలో నిరంతరం పనిచేస్తున్నా రెండు నెలల నుంచి ఆపరేషన్ కొలిక్కి రాలేదు. పైకప్పు విరిగిపడకుండా ముందుగా చర్యలు తీసుకుంటూ వీటిని తొలగిస్తుండటంతో ఈ ప్రక్రియ కూడా ఆలస్యంగా మారిందని చెబుతున్నారు. టన్నెల్ లో ఉబికి వస్తున్న నీటిని బయటకు తీసుకు వచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడం లేదు. నీటి మోటార్లను పెట్టి బయటకు వదులుతున్నారు. దాదాపు తొమ్మిది అడుగుల మేరకు పేరుకుపోయిన బురదను తొలగించడం వారికి కష్టంగా మారింది.

### - కంచెను ఏర్పాటు చేసి..

ప్రమాదకరమైన ప్రాంతానికి ఇంకా సహాయక బృందాలు వెళ్లలేదు. అయితే దాని చుట్టూ కంచెను ఏర్పాటు చేసి దాని వరకే రెస్క్యూ ఆపరేషన్ ను కొనసాగిస్తున్నారు. ఎల్లుండి టన్నెల్ లో ప్రమాదకరమైన ప్రాంతంలో తవ్వకాలపై పూర్తి స్థాయి సమీక్షను ఉన్నతాధికారులు నిర్వహించనున్నారు. ప్రభుత్వం నియమించిన ప్రత్యేక అధికారి




శివశంకర్ నిపుణులతోనూ, ప్రభుత్వంతోనూ సమన్వయం చేసుకుని సహాయక బృందాలకు మార్గదర్శనం ఎప్పటికప్పుడు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో తవ్వకాలు జరిపితే తప్ప మృతదేహాలు లేక అవశేషాలు అయినా లభ్యమయ్యే ఛాన్స్ లేదు. అది మరో మూడు రోజులు సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు.

# తిరుమలకు సొంత కార్లలో వెళ్తున్నారా...జాగ్రత్త!



**తిరుమల (ప్రశ్న న్యూస్):** తిరుమలకు కుటుంబాలతో సొంత కార్లలో వెళ్తున్న భక్తులకు నిపుణులు కీలక సూచనలు చేస్తున్నారు. ఇటీవల తిరుమల ఘాట్ రోడ్డులో ప్రయాణించిన రెండు కార్లలో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమయ్యాయి. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. అయితే వాహనాలు పూర్తిగా కాలిపోయిన ఈ ఘటన, ఇతర యాత్రికులకు హెచ్చరికలా మారింది.తిరుమలలో కార్లలో మంటలు రావడానికి ప్రధాన కారణాలు మెకానికల్ లోపాలు, అధిక వేడి, డ్రైవింగ్ లో పొరపాట్లు, పర్వత రోడ్లపై ఒత్తిడే. 500 కిలోమీటర్ల ప్రయాణం చేసిన వెంటనే ఘాట్ మార్గంలోకి వెళ్ళడం వల్ల ఇంజిన్ అధికంగా వేడెక్కి మంటలు చెలరేగుతున్నాయి. తిరుమల ఘాట్ రోడ్లు వంకలుగా ఉండవల్ల, వాటిపైకి ఎక్కివెళ్ళేటప్పుడు, తక్కువ గేర్లలో డ్రైవ్ చేస్తే %ౌవీ% పెరిగి ఇంజిన్ వేడెక్కుతుంది. అలాగే, దిగే సమయంలో తరచూ బ్రేక్ వాడటం వల్ల బ్రేకింగ్ సిస్టమ్ వేడిగా మారి ప్రమాదానికి దారితీయొచ్చు. పాత వాహనాలు, లోడ్ ఎక్కువైతే ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది. వాహనాల్లో ఎక్కువ మంది ప్రయాణించడం, బరువు సామానుతో వాహనాన్ని నడపడం కూడా ఇంజిన్‌పై ఒత్తిడిని పెంచుతుంది. మెయింటెనెన్స్ సరిగా లేని వాహనాల్లో కూలంట్ లీకేజీలు, పాడైన ఫ్యాన్లు, ఫాల్టీ థర్మోస్టాట్లు లాంటి లోపాలు ఉంటే, ఇవన్నీ వాహనం మంటలకు కారణమవుతాయి. అదనంగా, ఫ్యూయల్ లీక్‌లు, ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌లూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588